

ఐఓసీ పనులు పరిశీలించిన కలెక్టర్

నవ తెలంగాణ కొండపాక

కొండపాక మండల కేంద్రంలో రూ.7.5 కోట్లతో చేపడుతున్న ఐఓసి పనులను గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యంరెడ్డి, ఆర్డీఓ బన్సీలాల్‌తో కలిసి గురువారం క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఐఓసి నిర్మాణంలో ఇప్పటివరకు ఫ్లోరింగ్ పనులు, సంపు నిర్మాణం కూడా మొదలు కాలేదని కాంట్రాక్టర్‌ను అడగగా గ్రానైట్ తెప్పిస్తున్నామని, సంపు నిర్మాణం కూడా మొదలు పెట్టి 15రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తానని తెలిపారు. సంపు నిర్మాణం పూర్తికాగానే మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వాలని మిషన్ భగీరథ డిఈ కి తెలిపారు. ఎలక్ట్రిసిటీ ట్రాన్సపార్మర్ తో సహ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ ఎఈ కి తెలిపారు. ఐఓసి లో తహసీల్దార్, ఎంపిడిఒ, మీటింగ్ హల్, ఎంఈఓ ఛాంబర్ ల గదులు తిరిగారు. ఫర్నిచర్ అధునాతనం గా అందంగా కనిపించే విధంగా ఎంపిక చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రతి గదికి నంబరింగ్ ఇస్తు కార్యలయ పేర్లతో బోర్డు ఏర్పాటు చెయ్యాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం కోసం డిఎంఎఫ్టి కింద అదనపు నిధులు మంజూరు చేశాం ప్రారంభంలోపు పూర్తి చెయ్యాలన్నారు. ఎక్కువ మొత్తంలో కూలీలను సమకుర్చుకుని ఈ నెల చివర కల్ల ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ నీలిమ, ఎంపిడిఒ, పంచాయతీ రాజ్ ఉన్నారు.

మద్యం టెండర్లు షురూ

- ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు
- నేడు గెజిట్ నోటిఫికేషన్
- 4 నుంచి 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- 21న లాటరీ ద్వారా టెండర్ల ఖరారు
- డిసెంబర్ 1 నుంచి కొత్త షాపులు ప్రారంభం
- సంగారెడ్డిలో 101, సిద్దిపేటలో 93, మెదక్‌లో 49 షాపులు



మద్యం టెండర్లకు ఎక్సైజ్ శాఖ రంగం సిద్ధం చేసింది. 2023-25 రెండేళ్ల కాల పరిమితికి మద్యం షాపుల టెండర్లు నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియలో భాగంగా రిజర్వేషన్ల కేటాయింపు, దరఖాస్తుల స్వీకరణ, లాటరీ ద్వారా టెండర్ల ఖరారుకు సంబంధించిన ప్రక్రియకు ఏర్పాట్లు చేశారు. ఎన్నికల వేళ కావడంతో మద్యం దుకాణాల కోసం భారీ ఎత్తున దరఖాస్తులు రానున్నాయి. దరఖాస్తుల సంఖ్య పెరగడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం కూడా ఎక్కువ మొత్తంలో సమకూరనుంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలకు టెండర్లు ఖరారు చేయనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 243 మద్యం దుకాణాలున్నాయి. ఇందులో సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 101, సిద్దిపేట జిల్లాలో 93, మెదక్ జిల్లాలో 49 మద్యం దుఖాణాలున్నాయి. వీటికి 2023-24 సంవత్సర కాల పరిమితి కోసం టెండర్లు నిర్వహించను న్నారు. మూడు జిల్లాల ఎక్సైజ్ శాఖలు టెండర్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాయి.

నేడు గెజిట్ నోటిఫికేషన్

మద్యం టెండర్ల ప్రక్రియలో భాగంగా శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో ఉన్న మద్యం దుఖాణాలకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇప్పటికే బుధవారం మూడు జిల్లాల్లోని కలెక్టర్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారుల సమక్షంలో మద్యం దుకాణాలకు ఎస్సీ, ఎస్టీ, గీతకార్మికులకు రిజర్వేషన్లను ఖారారు. గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతోనే దరఖాస్తుల స్వీకరణ షురూ కానుంది. ఈ నెల 18 వరకు మద్యం దుకాణాలకు దరఖాస్తుల్ని స్వీకరించనున్నారు. ఈ నెల 21న వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి అదే రోజున లాటరీ ద్వారా షాపుల్ని కేటాయించనున్నారు. లాటరీలో వచ్చిన టెండర్లకు అదే రోజున షాపుల్ని కేటాయించి లైసెన్స్‌లు జారీ చేస్తారు. షాపులు దక్కిన వ్యక్తులు 21, 22 తేదీల్లో మొదటి దశ డబ్బుల్ని చెల్లించాల్సి ఉంటుంది. షాపులు దక్కిన టెండరుదారులకు నవంబర్ 30న మద్యం సరఫరా చేస్తారు. డిసెంబర్ 1 నుంచి కొత్త షాపులు ప్రారంభం కానున్నాయి.

మద్యం దుకాణాల రిజర్వేషన్లు ఇలా..

మద్యం దుకణాల కేటాయింపుల్లోనూ ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తుంది. ఎస్సీ, ఎస్టీలతో పాటు గీత కార్మికులకు కూడా షాపుల్ని ప్రత్యేకంగా కేటాయించింది. సంగారెడ్డి జిల్లాలో మొత్తం 101 మద్యం దుకాణాలుండగా వీటిల్లో ఎస్సీలకు 13, ఎస్టీలకు 2, గీత కార్మికులకు 9, జనరల్‌కు 77 దుకాణాల్ని కేటాయించారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం షాపులు 93 ఉండగా ఇందులో ఎస్సీలకు 9, గీత కార్మికులకు 16, జనరల్‌కు 68 చొప్పున కేటాయించారు. మెదక్ జిల్లాలో 49 దుకాణాలకు గాను ఎస్సీలకు 6, ఎస్టీలకు 1, గీత కార్మికులకు 9, జనరల్‌కు 33 షాపుల్ని కేటాయించారు. జనరల్ కేటగిరి కింద కేటాయించిన దుకాణాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలు సైతం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు.

సర్కార్ ఖజానాకు రూ.100 కోట్ల ఆదాయం

మద్యం టెండర్ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరనుంది. ఒక్కో దరఖాస్తుదారుడు రూ.2 లక్షల డిడి చెల్లించాలి. ఒక్కో షాపుకు ఎన్నిక దరఖాస్తులు వస్తే అన్ని రెండు లక్షల రూపాయల ఆదాయం వస్తుంది. దరఖాస్తుదారులకు షాపు కేటాయించినా కేటాయించకపోయినా దరఖాస్తు ఫీజు తిరిగి చెల్లించే అవకాశంలేదు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 243 మద్యం దుఖానాలున్నాయి. ఒక్కో దుకాణానికి కనీసం 20 దరఖాస్తులకు పైనే వస్తాయి. మద్యం అమ్మకాలు అధికంగా ఉండే ప్రాంతాల్లోని షాపులకు వందల సంఖ్యలో దరఖాస్తులు రానున్నాయి. డిసెంబర్ తర్వాత రాష్ట్ర శాసన సభకు ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత మూడు నెలల వ్యవధిలోనే పార్లమెంట్ ఎన్నికలు జరుగుతాయి. ఆ తర్వాత వెనువెంటనే సర్పంచ్, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. వరుగా ఎన్నికలు జరిగే అవకాశమున్నందున మద్యం అమ్మకాలు ఐదారు రెట్లు జరిగే అవకాశముంది. దీంతో ప్రతి దుఖానానికి డిమాండ్ ఉండనుంది. సగటున 5 వేలకు పైగా మద్యం టెండర్లు రానున్నాయి. దీంతో ఒక్కో షాపుకు రూ.2 లక్షల చొప్పున ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.100 కోట్ల ఆదాయం సమకూరనుంది.

జిల్లా	దుకాణాలు	ఎస్సీలు	ఎస్టీలు	గీత కార్మికులు	జనరల్
సంగారెడ్డి	101	13	2	9	77
సిద్దిపేట	93	9	0	16	68
మెదక్	49	6	1	9	33
మొత్తం	243	28	3	34	178

12న భేల్ కార్మిక సంఘం ఎన్నికలు

- 1346 మంది ఓటర్లు
- నువ్వా నేనా అన్న రీతిలో కార్మిక సంఘాల ప్రచారం

నవతెలంగాణ రామచంద్రాపురం

రామచంద్రాపురంలోని భేల్ పరిశ్రమలో అధికార కార్మిక సంఘం ఎన్నికల నగారా మోగింది. ఆగస్టు 12న కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మూడు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అధికార కార్మిక సంఘం ఎన్నికలు ఈసారి జరిగే ఎన్నికలకు ప్రధాన సంఘాల నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఉదయాన్నే గేట్ల వద్ద కార్మికులను ప్రసన్నం చేసుకునేందుకుగాను కార్మిక సంఘం నాయకులు గుంపులు గుంపులుగా నిల్చోని తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. విందులు, వినోదాలతో మరి కొందరిని ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తూ సెక్షన్ల వారీగా యూనియన్ నాయకులు పర్యటించి కార్మికులను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. భేల్ పరిశ్రమ, టౌన్షిప్ ప్రధాన కూడలిలో బ్యానర్లు, కట్‌అవుట్లు పెద్ద ఎత్తున వివిధ సంఘాలు ఏర్పాటు చేశాయి. ఏ కూడలిలో చూసిన ఎన్నికల కోలాహలం కనిపిస్తూ ఎవరు గెలుస్తారు అనే దానిమీద చర్చలు జరుపుతున్నారు. కులాలు, అసోసియేషన్లు, మతాల ప్రాతిపదికన కూడా ఓట్లు రాబట్టే ప్రయత్నాల్లో సంఘాలు ప్రయత్నం సాగిస్తున్నాయి. 1346 మంది కార్మికులు ఈ సారి జరిగే ఎన్నికల్లో ఓటును వినియోగించుకోనున్నారు. ఎవరు గెలిచినా అత్యల్ప మెజార్టీతో గెలుపొందే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. కార్మికులను ప్రసన్నం చేసుకునేందుకు మేనిఫెస్టోలను కూడా అన్ని కోణాల్లో ఆలోచించి సిద్ధం చేస్తున్నారు. మొత్తం మీద ఈసారి జరిగే ఎన్నికల్లో ఏ కార్మిక సంఘం అధికారంలోకి వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఆగస్టు 4న నామినేషన్ల ప్రక్రియ ఉండడంతో ఆ రోజు సాయంత్రం ఎవరు రంగంలో నిలుస్తున్నారో తేలనుంది. రంగంలో నిల్చునే కొందరిని విత్ డ్రా చేయించి తమకు మద్దతు తెలపాలని ప్రధాన కార్మిక సంఘం నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రాంతాలవారీగా కూడా ఓట్లు చీలే అవకాశాలు కనిపిస్తున్నాయి. సుమారు 10 కార్మిక సంఘాలు ఎన్నికల రంగంలో ఉన్నప్పటికీ ఆగస్టు 4వ తేదీ నామినేషన్లు మరియు విత్ డ్రా పక్రియ ఉండడంతో ఆరోజు సాయంత్రం రంగంలో ఉండే చివరి అభ్యర్థుల లిస్టు బయటకు రానున్నది. కొంతమంది అభ్యర్థులు కొన్ని ప్రధాన పార్టీ కార్మిక సంఘాలకు మద్దతు తెలిపి అలియన్స్ గా మారి రంగంలో నుండి తప్పుకొనే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి.



సాధారణ ఎన్నికల విజయవంతానికి సహకరించాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



అసెంబ్లీ సాధారణ ఎన్నికల విజయవంతానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కోరారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో రాబోవు శాసనసభ సాధారణ ఎన్నికలు, గుర్తింపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ శాసనసభ నియోజకవర్గ పరిధిలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల షిఫ్టింగ్, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, నూతన ఓటరు నమోదు, పొలిటికల్ పార్టీలు పాటించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల అధికారులకు సహకరించాలని అన్నారు. 1500 కు మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో అదనపు ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ల సౌలభ్యం కొరకు కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను షిఫ్ట్ చేశామని తెలిపారు. కలెక్టరేట్ పక్కన నూతనంగా నిర్మిస్తున్న ఈవీఎం గోడౌన్స్ లోకి ఎన్నికల అనంతరం ఎన్నికల సామాగ్రిని తరలిస్తామని తెలిపారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలోని ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాను ఈనెల 21 నా ప్రచురిస్తామని, తుది ఓటర్ జాబితాను అక్టోబర్ 4న ప్రకటిస్తాం కాబట్టి 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండేవారు నూతన ఓటర్ కార్డు కొరకు మరియు నివాస స్థలం మార్పు, నేమ్ కరెక్షన్, ఏజ్ కరెక్షన్ లకు సెప్టెంబర్ 19 వరకు ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 ల ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో 1500 మంది ఓటర్లు ఉండడం మూలంగా ఎన్నికల ఓటింగ్ సందర్భంగా ఇబ్బంది అవుతుందని 1000 మంది ఓటర్లు మాత్రమే ఒక ఎన్నికల పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా ఎన్నికల సంఘానికి నివేదించాలని కోరారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు రమేష్, బెన్ షాలేం, బన్సీలాల్, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్, ఎలక్షన్ డిటి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి జి. మోహన్ లాల్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎండి ఇమాముద్దీన్ , బిజెపి పార్టీ ప్రతినిధులు భోగి శ్రీనివాస్, బోయి సురేష్, , డి.ఎస్.పి పార్టీ ప్రతినిధులు ఎల్. యాదగిరి, ఆర్జే. జ్యోతిబాబు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల సమస్య పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఏఎన్ఎంల సమస్య పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె తప్పదని మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖలో అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని కోరుతూ మెడికల్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం డిఎంహెచ్ఓ ఆఫీస్ లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎం. శ్రీవాణి కి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1,520 ఏఎన్ఎంల పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వడం వల్ల కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఏఎన్ఎంలకు చాలా అన్యాయం జరుగుతుంది అని అన్నారు. 20 సం?లుగా పని చేస్తున్న వీరు రెగ్యులర్ కాకుండా మిగిలిపోతారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాత పరీక్ష, 20 మార్కులు సర్వీసు వెయిటేజి విధానం వల్ల న్యాయం జరగదు అని అన్నారు. ఈ నోటిఫికేషను రద్దుచేసి, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను సీనియారిటీ ప్రకారం ఖాళీ పోస్టుల్లో రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంలందరూ సమ్మె పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో పిహెచ్సి, యుపిహెచ్సి, ఇతర సెంటర్లో పనిచేస్తున్న 5 వేల మంది కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, నోటిఫికేషన్ రద్దు చేయాలని ఆగస్టు 15 నుండి సమ్మె చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మాధవి, సంపూర్ణ, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకోవడమే నిజమైన మానవత్వం

నవ తెలంగాణ-దౌల్తాబాద్



సాటి మనిషి ఆపదలో ఉంటే చలించి ఆదుకోని ఆ కుటుంబానికి గుండె ధైర్యాన్ని కల్పించడమే నిజమైన మానవత్వమని, అప్పుడే మనుషులుగా కీర్తించబడతామని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన దాసరి దుబ్బవ్వ కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం చేసే మంచి పనులే సమాజంలో విలువను, గుర్తింపును తీసుకువస్తాయని సాటి మనిషి ఆపదలో ఉంటే ఆదుకొని వారికి గుప్పెడు గుండె ధైర్యాన్ని కలిగిస్తే మనిషిగా కోలుకుంటారని, అలా చేసే సేవా కార్యక్రమాలు మనిషికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెడతాయన్నారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి సాయిలు భార్య దాసరి దుబ్బవ్వ గుండెపోటుతో ఆకస్మితంగా మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 4 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. దుబ్బవ్వ ఆకస్మిక మరణం తీవ్రంగా కలిచివేస్తుందని, ఆమె మృతి కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నమన్నారు. వీరిది నిరుపేద కుటుంబం ఎలాంటి భూములు ఆస్తులు లేవని కేవలం రెక్కల కష్టం మీద ఆధారపడి మాత్రమే జీవిస్తుంటారు. అలాంటి కుటుంబంలో వ్యక్తి మృతి చెందడం విషాదకరమన్నారు. మానవత్వంతో ఇంకా ఎవరైనా సహృదయులు ముందుకు వచ్చి ఈ కుటుంబానికి తోచిన సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దాసరి బాలకృష్ణ, సంభాగ స్వామి, దాసరి చింటు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా శ్రీనివాస్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు నూతన తహసిల్దార్‌గా సిహెచ్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసిల్దార్ గా విధులు నిర్వహించిన భూపతి రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీపై వెళ్లడంతో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డి ఏ ఓ గా విధులు నిర్వర్తించి బదిలీల్లో భాగంగా మద్దూరు తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ యాదగిరి, జూనియర్ అసిస్టెంట్లు సందీప్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు

వెంకట్రావుపల్లిలో కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ చిన్న శంకరంపేట



మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం రామాయంపేట సిఐ లక్ష్మీ బాబు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కమ్యూనిటీ, కనెక్టివిటీ కార్యక్రమంలో భాగంగా పోలీసు బృందాలు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. రామయంపేట సర్కిల్లోని పోలీసులు 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 12 ద్విచక్ర వాహానాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు డ్రంక్ అండ్ డ్రైవ్, సీ టీం, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. సీసీటీవీ, కెమెరాల ఉపయోగాల గురించి వివరించారు. తమ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ నరసయ్యతో పాటు గ్రామ ప్రజలకు సూచించారు. ఎస్సై ఏ.నారాయణ, నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, రామాయంపేట ఎస్సై బాల్రెడ్డి పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్స్.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు

నవ తెలంగాణ - సిద్దిపేట



పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అంవింద్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.5177 కోట్లు బకాయిలు ఉన్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. ఉన్నత చదువుల కోసం విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్కాలర్ షిప్, ఫీజు రియబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. బకాయిలు విడుదల చేయని యెడల జిల్లా కలెక్టరేట్ ముట్టడిలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి, జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, నాయకులు కొండం సంజీవ్ , శేఖర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో తల్లి పాల వారోత్సవాలను గురువారం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ స్వప్న సూపర్వైజర్ సుజాత హాజరై మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అన్నారు. పుట్టిన వెంటనే తప్పనిసరిగా బిడ్డకు ముర్రపాలు పట్టించాలని, దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ముర్రపాలు వ్యాధి నిరోధక టీకా అని తెలియజేశారు. తప్పనిసరిగా పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని అన్నారు. పిల్లలతో పాటుగా తల్లి కూడా పౌష్టికాహారం తిని ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డకు కూడా పాలు సమృద్ధిగా అందుతాయని అన్నారు. అంగన్వాడీ టీచర్లు అనిత, రాజమణి, ఏఎన్ఎం జ్యోతి, హెచ్ ఇ వెంకటలక్ష్మి, నారాయణదాసు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి


నవతెలంగాణ-బెజ్జంకి



రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహించనున్న నేపథ్యంతో ఈవీఎంల పనితీరుపై ఓటర్లందరూ అవగాహన కలిగియుండాలని నాయిబ్ తహసిల్దార్ పార్థసారథి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన మొబైల్ వ్యాన్ ద్వార ఈవీఎంల పనితీరు,ఓటు వేసే విధానము, వీవీ ప్యాడ్ ద్వారా ధ్రువీకరించుకునే అంశాలను ప్రజలకు అధికారులు వివరించారు.ఓటర్లలో ఈవీఎం మిషన్ పనితీరు ఉపయోగించే విధానం పై అవగాహన కల్పించి ఓటర్లలో చైతన్య పెంపోందించేల ప్రతి గ్రామంలో మొబైల్ వ్యానులను ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్టు పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేందర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతోనే నులిపురుగుల నివారణ సాధ్యం


నవతెలంగాణ దుబ్బాక రూరల్



చేతుల పరిశుభ్రతతోనే నులిపురుగుల నివారణ సాధ్యమని, నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ మహాత్మ జ్యోతిబాపూలే , రామక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపంతో పిల్లలు ఎదుగుదల లోపిస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి చేతులు పరిశుభ్రం చేసుకున్నాకే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల నివారణతో విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, వైస్ ఎంపీపీ ఆస్క రవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ రాణి, ఉషా కిరణ్, గ్రామాల సర్పంచులు శ్రీనివాస్, చింతల పద్మ, ఎంపీటీసీ సంఘపు శోభతదితరులు పాల్గొన్నారు

ఒంటికాలిపై నిలబడి నిరసన


నవతెలంగాణ జగదేవపూర్



జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక ఎంపీడీఓ కార్యాయం ముందు సఫాయి కార్మికుల సమ్మె కొనసాగుతోంది. తమను రెగ్యులర్ చేయాలని చేస్తున్న దీక్షలో భాగంగా గురువారం సఫాయి కార్మికులు వంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని అన్నారు.

ములుగు ఎస్ఐగా విజయ్‌కుమార్

నవతెలంగాణ ములుగు



ములుగు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేతను గురువారం కలిసి మొక్క అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అభినందించి పారదర్శకంగా విధులు నిర్వహించి శాంతి భద్రతల సమస్యలు లేకుండా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.



కేటీఆర్‌తో జగ్గారెడ్డి బేటీ

- అసెంబ్లీ లాబీలో ఇద్దరి మాటామంతీ
- రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం
- బీఆర్ఎస్ వైపు జగ్గన్న చూపు నిజమేనా..!

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

మంత్రి కేటీఆర్‌తో కాంగ్రెస్ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి బేటీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. గురువారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. అసెంబ్లీ లాబీలో ఐటీ మంత్రి కేటీఆర్‌ను సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కలిసి మాట్లాడుకోవడం... ప్రత్యేకంగా కేటీఆర్ చాంబర్‌కు వెళ్లి కూర్చొని మాట్లాడుకోవడం రాజకీయంగా ఆసక్తిని పెంచుతోంది. జగ్గారెడ్డి కొంత కాలంగా మౌనంగా ఉంటూ వస్తున్నారు. ఆయన బీఆర్ఎస్‌లోకి వెళ్తారనే ప్రచారం కూడా విస్తృతంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన మంత్రి కేటీఆర్‌తో బేటీ కావడంతో రాజకీయ మార్పు జరగవచ్చనే చర్చకు బలం చేకూరినట్లైంది. సంగారెడ్డి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన తూర్పు జయప్రకాశ్‌రెడ్డి కొంత కాలంగా రాజకీయాల గురించి మాట్లాడడం లేదు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో ఉన్న వైరంతో జగ్గారెడ్డి కాంగ్రెస్ పాలిటిక్స్‌లో యాక్టీవ్ రోల్ పోషించడం లేదు. రేవంత్‌కు త్వరలోనే నేనేంటో చూపిస్తా అంటూ ఇటీవల జగ్గారెడ్డి మీడియా ముందు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌తో ఢిల్లీలో బేటీ అయిన జగ్గారెడ్డి రాష్ట్ర స్థాయిలో మాత్రం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేసేందుకు ఇష్టపడట్లేదు. జగ్గారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి గురించి పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రులకు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి వరకు మెట్రోలైన్ విస్తరణ, పేదలకు పట్టాల పంపిణీ, సంగారెడ్డిలో మెడికల్ కళాశాల మంజూరు వంటి అంశాలపై జగ్గారెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆయన లేవనెత్తిన పలు అంశాలు ఇప్పటికే పరిష్కారమయ్యాయి. మెడికల్ కళాశాల ప్రారంభమైన సందర్భంగా జగ్గారెడ్డి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ఇస్నాపూర్ వరకు మెట్రోలైన్ విస్తరించేందుకు మంత్రి వర్గంలో నిర్ణయించారు. ఇదీ జగ్గారెడ్డికి రాజకీయంగా కలిసొచ్చే అంశంగా ఉంది. నియోజకవర్గ అభివృద్ధి పేరిట జగ్గారెడ్డి పలు సందర్భాల్లో బీఆర్ఎస్ పట్ల సానుకూల వైఖర్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. అదే క్రమంలో కాంగ్రెస్‌కు దూరమవుతున్నారనే చర్చ కూడా ఉంది. నియోజకవర్గ అభివృద్ధి విషయమైతే పర్వాలేదు కానీ..! రాజకీయంగానే జగ్గారెడ్డి బీఆర్ఎస్‌కు దగ్గరవుతున్నారనే ప్రచారం నిజమైతే కాంగ్రెస్‌కు తీరని నష్టం వాటిల్లే ప్రమాదం తప్పదనే చెప్పాలి. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్‌కు ఒకే ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాత్రమే ఉన్నారు. పార్టీపరంగా కూడా బలమైన నాయకుల్లో ఆయన ఒకరు. అలాంటి వ్యక్తి బీఆర్ఎస్‌లో కీలక మంత్రి అయిన కేటీఆర్‌ను కలవడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. కేటీఆర్‌తో జగ్గారెడ్డి ఎప్పటి నుంచో సఖ్యతను కొనసాగిస్తున్నారు. పలు విషయాల్లో కేటీఆర్‌తో చర్చించి సమస్యల్ని పరిష్కరించుకున్నారనే చర్చ ఉంది. ఇటీవల జగ్గారెడ్డి వ్యక్తిగతమైన కొన్ని భూముల విషయాల్లోనూ కేటీఆర్ చొరవ తీసుకున్నారని చెబుతున్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ద్వారా మధ్యవర్తిత్వం జరిగిందంటున్నారు. ప్రభుత్వం ఇస్తున్న దళితబంధు, బీసీ, మైనార్టీలకు లక్ష ఆర్థిక సహాయం పథకాల్లోనూ జగ్గారెడ్డికి సగం కోటా కేటాయిస్తున్నారు. వీటితో పాటు అసెంబ్లీలో కేటీఆర్‌తో ప్రత్యేకంగా బేటీ కావడంతో జగ్గారెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం ఖాయమనే అభిప్రాయం బలపడుతోంది.



వీఆర్ఏలను పాత పద్ధతిలోనే కొనసాగించాలి



నవ తెలంగాణ రాయపోల్

వీఆర్ఏలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని ఓటా బందీ వీఆర్ఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా రాజు అన్నారు. రాయపోల్‌లో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్చార్జి తహసిల్దార్ జహీర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు పుట్ట బాలక్రిష్ణ, ఉపాధ్యక్షులు మన్నే వెంకటేష్, ప్రధానకార్యదర్శి మన్నే కుమార్, సభ్యులు ఎలుక స్వామి, బాలవ్వ, ఇస్తారి, కృష్ణ, కరుణాకర్, ప్రభు, భూపాల్, నర్సింలు పాల్గొన్నారు.

బీవీఆర్ కళాశాలలో గోకార్ట్ కార్యక్రమం అభినందనీయం



నవ తెలంగాణ నర్సాపూర్

బీవీరాజు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, కళాశాల తరపున జాతీయస్థాయి గో కార్ట్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఎన్ మ్యాక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జయవర్ధన్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో ,కళాశాలలోని మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ఐ పెక్ జాతీయస్థాయి గో కార్ట్ కార్యక్రమాన్ని గురువారం ముఖ్యఅతిథిగా ఎన్ మ్యాక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జయవర్ధన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం బివి రాజు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. బివి రాజు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ విభాగాలకు చెందిన విద్యార్థులు హాజరై వారు ప్రత్యేకంగా తయారు చేసి తీసుకువచ్చిన గో కార్డు వాహనాలను ప్రదర్శించారు .కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ ,ప్రిన్సిపాల్ సంజయ్ దుబె ,ఫ్యాకల్టీ మురళీకృష్ణ ,వరుణ్, రాయుడు ,మేనేజర్ బాపిరాజు, తదితరులు ఉన్నారు.



వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



నవతెలంగాణ-జహీరాబాద్

వరద బాధితులను ప్రభుత్వం తక్షణ ఆదుకోవాలని సీపీఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్ డిమాండ్ చేశారు. గురువారం ప్రజల కోసం సీపీఎం సైతం అంటూ విరాళాలు, చద్దర్ల సేకరణ కార్యక్రమం చేపట్టామన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమంలో రాంచందర్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణ సహాయం ప్రకటించినా పూర్తి స్థాయిలో సహాయలు అందేలా చూడాలని అన్నారు. సీపీఎం కూడా ప్రజల కోసం ఆదుకునేందుకు విరాళాల సేకరణకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. ప్రజలు కూడా విరాళాల సేకరణకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.మహిపాల్, సలీమోద్దీన్, బక్కన్న, మూతబీర్ తదితరులు ఉన్నారు.

ప్రతి కుటుంబానికి దళితబంధు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి: ప్రతి కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఏవో మైపాల్ రెడ్డికి వ్యక్తిగత దరఖాస్తులతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు మాట్లాడుతూ దళితులందరికీ రూ.10 లక్షలు ఇచ్చి అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పడమే తప్ప అందరికీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు దళిత బంధు ఇస్తామని చెప్పడం అంటే ఎన్నికల్లో లబ్ది కోసమే అని అర్థమవుతుందని అన్నారు. ప్రతి ఒక్క దళితుడికి ఎన్నికల కంటే ముందే దళిత బంధు పథకం ద్వారా పది లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. కొల్లాపూర్ గ్రామంలో 171 కుటుంబాలకుగాను 16 మందికి, మల్కాపూర్ గ్రామంలో 23 మందికి ఇచ్చారని తెలిపారు. ప్రతి గ్రామంలో సమగ్ర పరిశీలన జరిపి ప్రతి దళితులకు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో సుధాకర్,రవి,కరుణాకర్, మహేందర్,దిలీప్ కుమార్, శ్రావణ్ కుమార్,తరుణ్, జగదీశ్వర్,ఉదయ్, కుమార్,లక్ష్మణ్,పౌల్ రాజ్, మార్తమ్మ,పద్మమ్మ యూ.ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రథమ శ్రేణి నాయకులు స్పందించకపోవడం బాధాకరం



నవతెలంగాణ-జహీరాబాద్

అన్ని వర్గాల సంక్షేమానికి అహర్నిశ కృషి చేస్తున్న మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేయడం సూర్యుడిపై ఉమ్మేసినట్లేనని డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ పవర్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, నాయకులు అరుణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన సొంత నియోజకవర్గం సిద్దిపేట కంటే జహీరాబాద్ ప్రాంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నటువంటి మంత్రి హరీష్ రావు పై పార్టీలో ఉండి అన్ని అనుభవించిన నాయకులు వారిపై క్రమశిక్షణ చర్య తీసుకుంటే విమర్శలు చేయడం సహించరాని నేరమ అన్నారు. తక్షణమే రాములు యాదవ్ మంత్రి హరీష్ రావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాములు యాదవ్ ఇంటికి మంత్రి హరీష్ రావు కీర్తిశేషులు మాజీ మంత్రి ఫరీదోద్దీన్ ప్రోత్సలంతో రాములు యాదవ్ వెళ్లి పార్టీలో చేరాలని స్వాగతం పలికారని పార్టీలో చేరిన అనంతరం రాముల యాదవ్ కు ఎంతో ప్రాధాన్యత ఇచ్చి అన్ని పదవులను కట్టబెట్టడం జరిగిందని అన్నారు. మంత్రి రాష్ట్రంలోని సమస్యలన్నిటికీ పరిష్కరించేందుకు కృషి చేస్తారు. అయినప్పటికీ రాములు యాదవ్ కు ప్రాధాన్యత ఇచ్చి పార్టీ అనుబంధ కార్మిక సంఘం నాయకునికి ప్రచారం నిర్వహించకుండా ఎంఆర్ఎఫ్ ఎన్నికల్లో రాములు యాదవ్ ను గెలిపించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కార్మికులందరికీ విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. ఇంటి సేవలు చేయించుకున్నటువంటి రాములు యాదవ్ క్రమశిక్షణ రీత్యా పార్టీ ఆయనపై అర్హత వేటు వేయడంతో మంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు కూడా రాములు యాదవ్ పార్టీలో అంతర్గత గ్రూపులను ఏర్పాటు చేయడం వల్లనే అక్కడ ఏ విధమైన ఉన్నత స్థాయి పదవులను దక్కించుకోలేకపోయారన్న విషయాన్ని గుర్తు చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే వారి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నాడన్న లక్ష్యంతో మాజీ మంత్రి ఫరీదోద్దీన్ రాములు యాదవ్ తో చర్చలు జరిపి రాములు యాదవ్ను మంచి స్థానంలో నిలబెట్టాలని ఆయనకు తగిన గౌరవం ఇయ్యాలన్న లక్ష్యంతోనే మంత్రి హరీష్ రావును ఆయన ఇంటికి తీసుకువెళ్లి అన్ని విధాల సహాయమందించడం జరిగిందని అన్నారు. రాములు యాదవ్ సొంత గ్రామం ఎంపీటీసీ స్థానం రిజర్వ్ అవడంతో కొత్తూరు బి ఎంపీటీసీగా పోటీ చేయించి గెలిపించిన ఘనత పార్టీదే కాదా అని వారు ప్రశ్నించారు. రాములు యాదవ్ మంత్రిపై తీవ్ర విమర్శలు చేసినప్పుడు పార్టీలో ప్రథమ స్థానంలో ఉన్నటువంటి నాయకులు వివిధ హెూదాలను అనుభవిస్తున్నటువంటి వారు ఖండించకపోవడం తమకు చలించివేసింది అన్నారు. అందుచేతనే విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తాము మంత్రికి అండగా నిలుస్తున్నామని అన్నారు. మంత్రి హరీష్ రావు మచ్చ లేనటువంటి వ్యక్తి ఆయనకు విమర్శలు చేయడం మంచి పరిణామం కాదు విమర్శలు చేసినటువంటి రాములు యాదవ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఎవ్వరికి బీఫామ్ ఇచ్చిన వారికి భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు నర్సింహారెడ్డి, యాకూబ్, నర్సింలు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, అప్సర్, ఈశ్వర్ రెడ్డి, మధుసూదన్, మనోజ్ ,సాదిక్ ,దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్లో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అలుమ్ని మీట్ నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు ఆటపాటలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కెరీర్‌లలో విజయం సాధించడం గర్వంగా ఉంది అని అన్నారు. మోడల్ స్కూల్ సంస్థ కృషి కోసం తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికార కార్యకర్తలు, మీడియా అందించిన మద్దతును ఆయన అభినందించారు. విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంస్థకు జిల్లా, ఈ ప్రాంత ప్రజలు మరియు ప్రముఖులందరూ నిరంతరం సహాయ సహకారాలు అందించాలని ఆయన అభ్యర్థించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి.

విద్యార్థులకు ఎన్‌డీడీ టాబ్లెట్ల పంపిణీ



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలంలో గురువారం నేషనల్ డీ వార్మింగ్ డేను పురస్కరించుకొని పలు పాఠశాలలో కళాశాలల, అంగన్వాడీ విద్యార్థులకు జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు కోమల నిహారిక బృందాలు ఎన్ డి డి టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ పరిశుభ్రత అంశాలకు సంబంధించిన విషయాలలో గ్రామాల వారిగా ఆయా పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు జిన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో, ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ,మంగంపేట, కొడకంచి మాదారం పుట్టగూడ నలుతూరు, కొర్లకుంట, మంత్రి కుంట, వావిలాల చౌదరి గూడెం, లక్ష్మీపతి గూడెం, ఊట్ల జంగంపేట, గడ్డపోతారం, కిష్టయ్య పల్లి చెట్ల పోతారం, అలీనగర్‌తో పాటుగా మండలములోని అన్ని ప్రాంతాల్లో డాక్టర్లు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందాలు విద్యార్థులకు నటలు నివారణ మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు కోమల తారక, నిహారిక, ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శివ కృష్ణ తేజ, జిన్నారం పిహెచ్ సి సిబ్బంది ఏఎన్ఎం అనురాధ బృందం పాల్గొన్నారు.

హెూప్ న్యూరో, కార్డియాక్‌లో క్యాత్ ల్యాబ్ సిటి స్కాన్ ప్రారంభించిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

నవతెలంగాణ-సంగారెడ్డి

హెూప్ న్యూరో మల్టీస్ స్పెషల్ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నూతన క్యాత్ ల్యాబ్, సి.టి స్కాన్ గురువారం ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ హెూప్ న్యూరో డాక్టర్లకు, సేవలందిస్తున్న సిబ్బందికి మొదటి వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హెూప్ న్యూరోలో కార్డియాక్ సేవలు ప్రారంభించడం సంగారెడ్డి చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్స్ ఒక టీంగా ఏర్పడి స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. న్యూరో హార్ట్ సంబంధించిన ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు హైదరాబాద్ కు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుండేదని, ఆ గోల్డెన్ అవర్లో వారు అక్కడికి చేరుకుంటే బ్రతికినట్టు లేకుంటే లేదని అన్నారు. క్యాథలాబ్ సిటి స్కాన్ సేవలను హెూప్ న్యూరో కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రారంభించడం చాలామంది ప్రాణాలు కాపాడిన వారు అవుతారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో లాభాపేక్ష కాకుండా ఎంతో ధైర్యంగా, సాహసోపేతంగా ఈ నిర్ణయం తీసుకున్నందుకు డాక్టర్ కృష్ణమూర్తికి అభినందనలు తెలియజేశారు. డాక్టర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శ్యాంసుందర్ జనరల్ ఫిజీషియన్ సేవలు 24 గంటలు ఉంటుందన్నారు. మందులు రోగ నిధారణ సేవలు 10 నుండి 50 శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. ఆగస్టు నెలలో హెూప్ హాస్పిటల్ క్యారడియాలజీ, కార్డియాక్, థైరాయిడ్ దయాబెటిస్ సమస్యలకు జనరల్ ఫిజీషియన్ ద్వారా ఉచిత సంప్రదింపులను అందిస్తుందన్నారు. హెూప్ సహారా సొసైటీ తో కలిసి హస్టల్ గడ్డ యూనిట్లో 50 మంది పిల్లలకు ఫిజియోథెరపీ స్పీచ్ థెరపీ బిహేవియర్ థెరపీ అక్యుపేషనల్ థెరపీ , ప్రత్యేక విద్యను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, నందకిషోర్, వెంకటేశ్వర్లు, నరసింహులు, అశ్విన్, డాక్టర్ చక్రపాణి, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం, సీనియర్ అడ్వకేట్ రామారావు, హాస్పిటల్స్ సీఈవో శంకర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మండల స్థాయి ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోనత పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాలను మూడు విడతలలో నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్, మండల విద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం శిక్షణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు మొదటి విడత 2,3 తేదీల్లో.. గణితం రెండో విడత 4,5 తేదీలలో.. ఆంగ్లం మూడో విడత 7,8 తేదీలలో విశాలవారీగా ఉంటుందన్నారు. కావున ఉపాధ్యాయులు విడతలవారీగా హాజరు కావాలన్నారు. తొలిరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పర్యటన అధికారి రాజ్కుమార్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సందర్శించి శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. శిక్షణ శిబిరాన్ని ఆర్పీలు సత్యనారాయణ నాగమణి సురేష్లు కొనసాగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, నానుసింగ్, యం. ఆర్. సి. సిబ్బంది శివకుమార్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ





నవతెలంగాణ-న్యాల్‌కల్

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా గురువారం హద్నూర్ గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ శంకర్ నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సిహెచ్ఓ రవికుమార్, విజయలక్ష్మి, హద్నూర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అశోక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్, అధ్యాపకులు, వైద్య సిబ్బంది శ్యామల ఉన్నారు. మండల పరిధిలోని మిర్జాపూర్ (బి) జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందితో 2 సం,, నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు వేశారు. న్యాల్‌కల్ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో న్యాల్‌కల్ గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేశారు. న్యాల్కల్ డాక్టర్ శ్వేత ప్రియ, వైద్య సిబ్బంది మొగులయ్య , అంగన్వాడి ఆశ వర్కర్లు ఉన్నారు.

నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం

నులిపురుగుల వల్ల ప్రబలే వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. గురువారం బొల్లారం పబ్లిక్ స్కూల్లో' జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు (ఆల్బెండజోల్) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మాట్లాడుతూ...మూడేళ్ల చిన్నారుల నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ మాత్రల వల్ల అనీమియా (కడుపునొప్పి), రక్తహీనత, బుద్ధిమాంద్యం, సోమరితనం, తదితర వ్యాధుల నివారణ అరికడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎచ్.ఈ.ఒ బేరి, ఎచ్.ఎం ప్రభు కుమార్, విజయలక్ష్మి, జ్యోతి గిరిజ, ఆరోగ్య సిబ్బంది, ఆశ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతమ్‌లో బీఏ, ఎంఏ అడ్మిషన్లు

నవతెలంగాణ - పటాన్‌చెరు

హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్ లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను బీఏ, ఎంఏ కోర్సులలో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నట్టు గురువారం ఒక ప్రకటనలో విశ్వవిద్యాలయ వర్గాలు వెల్లడించాయి.బీఏ (ఎకనామిక్స్, ఇంగ్లీషు, హిస్టరీ, మాస్ కమ్యూనికేషన్, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, సోషియాలజీ, విజువల్ కమ్యూనికేషన్ మేజర్‌బీ డాన్స్ (భరతనాట్యం, కూచిపూడి/మోహినీయాట్టం)ఎంఏ (అప్లయ్డ్ సైకాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీషు) కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలియజేశారు.కనీస అర్హతా పరీక్షను 50 శాతం మార్కుల సగటుతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు గీతం ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు.ఇతర వివరాల కోసం 08455-221396 ను సంప్రదించాలని లేదా www.gitam.eduను సందర్శించాలని సూచించారు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జిన్నారం

అన్ని వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ అన్నారు. జిన్నారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద జిన్నారం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 6 లక్షల 54 వేల రూపాయల విలువైన చెక్కులను ఎంపీపీ రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్,జిన్నారం గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి బృందంతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు జరుగుతున్న పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు . లబ్ధిదారులు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్ , బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ ,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేష్, గ్రామ సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వార్డ్ సభ్యులు గోకర్ శ్రీధర్ గౌడ్, ఏర్పుల లింగం ,మంజుల కో ఆప్షన్ నెంబర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బ్రహ్మేంద్ర గౌడ్, మంద రమేష్, నిఖిల్ గౌడ్, రాజ్ కుమార్, రమేష్, మోహన్, మంగలి రాజు, పవన్, లబ్ధిదారులు పాల్గొన్నారు

హైకోర్టు ఆదేశం మేరకు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

సెప్టెంబర్15లోగా ఎస్సి ఎస్టీ కమిషన్‌కు చైర్మెన్, సభ్యులను నియమించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడం పట్ల కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ప్రభుత్వం మూడేళ్లుగా దళిత గిరిజనుల పట్ల ప్రభుత్వం వివక్ష పాటించిన తీరుకు హైకోర్టు ఆదేశాలే నిదర్శనమన్నారు. కెవిపిఎస్ అనేక సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని సాగించిన ఉద్యమ ఫలితంగా కమిషన్ ఏర్పడిందన్నారు. కమిషన్ ఇంతకాలం తల లేని మొండెంలా పడి ఉందన్నారు. సెప్టెంబర్ 15 లోపే కమిషన్ నియమించాలన్నారు. జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టళ్లలో గురుకులాలు డిపార్ట్మెంట్ అటాచ్డ్ కాలేజ్ హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలపై సర్వేలు నిర్వహిస్తామని తెలిపారు. వచ్చిన సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జెస్ పెంచాలని అన్నారు. కాలేజ్ హాస్టల్ విద్యార్థుల పెండింగ్‌లో ఉన్న పాకెట్ మనీ వెంటనే ఇవ్వాలన్నారు. పాకెట్ మనీ రూ.500 నుంచి రూ.వెయ్యికి పెంచాలన్నారు. ఈ నెల 11 నుండి 20 తేదీ వరకు '76 ఏళ్ల స్వాతంత్రం - ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై సెమినార్స్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, కొటారి నర్సింలు, జిల్లా సహాయ కార్యదర్శి రాజు, రాంచందర్, ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గంగారం, శేఖర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ - గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్టి ఎరుకల కులానికి సంచిత స్థానం కల్పించినందుకు గురువారం తెలంగాణ రాష్ట్ర ఎరుకల కుర్రు సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉన్న ఏకలవీన్ని విగ్రహానికి పూలమాలలు వేసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కుర్రు ఎరుకల సంఘం గుమ్మడిదల మండల అధ్యక్షుడు బి వినోద్ మాట్లాడుతూ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్రు సత్యనారాయణ కు ఎమ్మెల్సీ గా గవర్నర్ కోటాలో అవకాశం కల్పించిన కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేశారు రాష్ట్రంలో ఎస్టీ ఎరుకల సామాజిక వర్గానికి ప్రత్యేక భవనంతో పాటు ఎరుకల సామాజిక వర్గానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని కోరారు కార్యక్రమంలో లక్ష్మయ్య, మైసయ్య, సుదర్శన్, బి ఎల్లయ్య బిక్షపతి, రాజు, శ్యామ్, సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



నవతెలంగాణ-జోగిపేట

రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. రైతు మాఫీ సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జోగిపేటలోని జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టుకుని, పటాకులను కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందుతున్నాయని, గత పాలనలో ఇబ్బందులు ఉండేవని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ పి.జైపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, ఎంపీపీ బాలయ్య, రైతు సంఘం జిల్లా సభ్యులు లింగాగౌడ్, వరము చైర్మన్ వీరారెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు అశోక్, అందోలు, పుల్కల్, చౌటకూర్, అల్లాదుర్గం మండలాల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎం.విజయ్‌కుమార్, శివకుమార్, నర్సింలు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్ దుర్గేష్, చందర్, పట్టణ యూటీఆర్ఎస్ అధ్యక్షుడు సార శ్రీధర్, మాజీ అధ్యక్షుడు చాపల వెంకటేశం, మాజీ కౌన్సిలర్ లు తుపాకుల సునిల్, పి.గోపాల్‌రావు, నాయకులు మహేష్ యాదవ్, నాగరాజు, లక్ష్మణ్, రవీంద్రాగౌడ్, అశోక్, శంకరయ్య, అనిల్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, పాటు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తట్టు నారాయణయాదవ్

- సన్మానించిన ఎమ్మెల్యే మాణిక్యరావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా అనేగుంట గ్రామానికి చెందిన తట్టు నారాయణ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు సమక్షంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఏకాభిప్రాయంతో తట్టు నారాయణ కురుమను అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల రథసారథిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తట్టు నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యే మాణిక్యరావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ తో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు మాట్లాడుతూ 2024లో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంకిత భావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో సి డి సి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండప్ప, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, నాయకులు గోవర్ధన్ రెడ్డి, ఢిల్లీ వసంత్, మాజీ జెడ్పిటిసి మానెమ్మ, ఇప్పేపల్లి పిఎసిఎస్ చైర్మన్ దాసరి మచ్చెందర్, మండల రైతు సమన్వయ అధ్యక్షుడు తాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోహిద్దిన్, మండల వైస్ ప్రెసిడెంట్ మమ్మద్ పర్వేజ్, మండల యువత అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హీరు రాథోడ్, సర్పంచులు కరణ్, రాజు, పర్వేజ్, అబ్రహం, మాణిక్ రెడ్డి, చందర్,రాజు, ఎంపీటీసీ లు రాములు, ఇస్మాయిల్,శంకరయ్య, బసవరాజ్, మాజి సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులు ఇజ్రాయిల్ బాబి, జనార్ధన్, దేవిడ్, శ్రీనివాస్, చిన్న, వహీద్ అలి, ఆనందం,రవి, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల జాగ్రత వహించాలి



నవతెలంగాణ-కంది

రోటరీ క్లబ్ మంజీర సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో కంది మండలంలోని కాశీపూర్ గ్రామంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో సాయిరాం హాస్పిటల్ సహకారంతో డాక్టర్ తేజస్విని సౌజన్యంతో గర్భిణులు, బాలింతలకు పోషిక ఆహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఏం. నాగిరెడ్డి,సెక్రెటరీ ఏ.కిషన్, గోపన్న చంద్రశేఖర్, డాక్టర్ సంపత్ కుమార్ ,అంగన్వాడి సిబ్బంది శారద, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-వట్ పల్లి

రైతు రుణమాఫీ ప్రక్రియను అమలు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడంతో బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ సమీపంలో రాయిపల్లి అల్లాదుర్గం వట్‌పల్లి రహదారిపై వరం చైర్మన్ వీరారెడ్డి. ఎంపీపీ భర్త బి.ఆర్.ఎస్ నాయకులు నర్సింలు. ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు కెసిఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భర్త బి ఆర్ఎస్ నాయకులు బస్వ రాజ్. ఉమ్మడి రేగోడు మండల మాజీ ఎంపీపీ పత్రి విట్టల్ మంచిర్యాల తండా సర్పంచ్ దీప్లా నాయక్. బి ఆర్ఎస్ నాయకులు చంద్రన్న. మహమ్మద్ ఘనీ. తదితరులు పాల్గొన్నారు.

రేపు గురుకుల టీచర్ల చలో హైదరాబాద్



నవతెలంగాణ-నారాయణఖేడ్

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశలవారి పోరాటంలో భాగంగా ఆగస్టు 5న హైదరాబాద్లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 6 మేనేజ్మెంట్లలో ఉన్న గురుకుల ఉపాధ్యాయులందరికీ పారిటీ స్కేల్స్ వర్తింపజేయాలని, అన్ని సొసైటీలలో ఏకరూప పాలన అమలు చేయాలని, బదిలీలు- పదోన్నతులు కౌన్సిలింగ్ షెడ్యూల్ ఇవ్వాలని, ఉపాధ్యాయులపై పని భారం- మానసిక ఒత్తిడి తగ్గించాలని, కేర్ టేకర్, డిప్యూటీ వార్డెన్ లను ప్రత్యేకంగా నియమించాలని, ఆదివారం, పండుగ సెలవుల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వీక్లీ ఆఫ్ ఇవ్వాలని, సిఆర్టిలను రెగ్యులర్ చేయాలని, కాంట్రాక్టు, గెస్ట్, పార్ట్ టైం, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు బేసిక్ పే మరియు 12 నెలల వేతనం ఇవ్వాలని, అన్ని పాఠశాలలకు శాశ్వత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు హరి సింగ్ మండల కార్యదర్శి రవికుమార్ ఉపాధ్యాయులు డానియల్, రాములు, జగన్నాథ్, జ్యోతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల ఆవేదన



నవతెలంగాణ-పుల్కల్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 25 రోజులుగా చేపట్టిన నిరవధిక సమ్మెకు ప్రభుత్వం స్పందించకపోవడంతో గ్రామాలలో అపరిశుభ్రత పేరుకుపోయింది. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె కొనసాగించారు. కార్యక్రమంలో శోభ పద్మారావు కృప వరం శివశంకర్ శ్రీనివాస్ పెంటయ్య శివకుమార్ కృపవరం ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచు వివాహానికి కళ్యాణ లక్ష్మి ఓ వరం

మనోహరాబాద్ తహసీల్దార్ శ్రీనివాసరావు
నవ తెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడపడుచుల వివాహానికి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలను అందజేసి ఆదుకుంటున్నట్టు మనోహరాబాద్ తహసీల్దార్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మనోహరాబాద్ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ శ్రీనివాస రావును గౌతోజిగూడ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గౌతోజిగూడ గ్రామానికి చెందిన ఎర్ర లక్ష్మికి కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

మెదక్ 3
నవతెలంగాణ
శుక్రవారం 04 ఆగస్టు 2023

ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ- చేగుంట



ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని తపస్ ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి చల్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ కరపత్రం ఆవిష్కరించారు. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ నూతన విద్యా విధానాన్ని అమలు చేయాలని, కేజీబీవీపీ, మాడల్, గురుకుల పాఠశాల ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి వై మాధవి,తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, తపస్ నాయకులు చందన, తిరుపతి, అమరేశ్వరి, చిన్మయి, వనిత ఉపాధ్యాయులు జోత్స్న , రేఖ, భాగ్య, సిద్ది రాములు, శంకర్ సింగ్ రాథోడ్, రాధ,సౌజన్యసరస్వతి ,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

నవతెలంగాణ -నిజాంపేట





గ్రామపంచాయతీ కార్మికులు బుధవారం చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు. దాదాపుగా నెల రోజుల నుంచి సమ్మె చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము పట్టించుకోవడంలేదని మెదక్ జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు అసిఫ్ అన్నారు. నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలను, ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేశారని జిపి కార్మికులు ఏం పాపం చేశారని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిపి కార్మికులకు 19 వేల జీతం చెల్లించాలని ,పర్మనెంట్ ఉద్యోగస్తులుగా గుర్తించాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలనీ ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని గ్రామాలు పూర్తిగా అపరిశుభ్రంగా మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భత్తుల రాములు, గరుగుల యేసు, ఊరుఎల్లి నరేష్ ,సురేష్ దేవలక్ష్మి ఇందిరా గరుగులఎల్లవ్వ, నరసవ్వ, కొమ్మాట శ్యామల, కుమార్ మల్లేశం , మేకల కిషన్ తదితరులు పాల్గొన్నారు

వసతి గృహాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

కండ్ల కలకతో ఇబ్బందిపడుతున్న విద్యార్థులు
నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ అధికారులు
ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్
నవతెలంగాణ -మెదక్



జిల్లా వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు జగన్ పేర్కొన్నారు. గురువారం మెదక్ డిఎంహెచ్ఓ కార్యాలయంలో అధికారి ఫయింపాషాకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 50 రోజులు పూర్తి అయినా హాస్టల్స్‌లో వైద్యారోగ్య శాఖ అధికారులు హెల్త్ క్యాంపు నిర్వహించలేదన్నారు. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ స్కూల్స్, హాస్టళ్లు, కాలేజ్‌లలో విద్యార్థులకు కండ్ల కలక వ్యాధి బారిన పడుతూ ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు విష జ్వరాలతో భయపడుతున్నా జిల్లా అధికారులు మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా గురుకులాలు, కస్తూర్బా, రెసిడెన్షియల్, సంక్షేమ హాస్టళ్లలో ఏఎన్ఎంలు ఉండటం లేదని, ట్యాబ్లెట్లు సైతం అందుబాటులో లేవని తెలిపారు. సీజనల్ వ్యాధులు, కండ్ల కలక వైరస్ వ్యాప్తి ఎక్కువ అవుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని హెల్త్ క్యాంపు నిర్వహించి పరీక్షలు చేసి అవసరమైన విద్యార్థులకు వైద్య చికిత్సలు అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

5న జెడ్పీ కార్యాలయం వద్ద ఆందోళన
టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య
నవతెలంగాణ-మెదక్



పోరాటాలతోనే హక్కులను సాధించుకోవడం జరుగుతుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలన్నారు. మంజూరు చేయబడి పెండింగ్లో ఉన్న లోన్లు, పార్ట్ ఫైనల్స్, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2006 నుంచి 2022 వరకు జెడ్పీ జిపిఎఫ్‌కు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.2741.82 కోట్లు వడ్డీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2006 నుంచి 2013 వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు జెడ్పీ చెల్లించిన భూష్టర్ స్కీమ్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నెల 5న జెడ్పి కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొంగొటి యాదగిరి, జిల్లా నాయకులు యాదగిరి పాల్గొన్నారు.

రైతు బాంధవుడు కేసీఆర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నార్సింగి



సీఎం కేసీఆర్ రైతుల రుణమాఫీ చేసిన సందర్భంగా ఎంపీపీ సబితా హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గురువారం ఎంపీపీ రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమ్మరి నర్సింలుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రంలో అందించని పథకాలను తెలంగాణ రైతులకు అందిస్తు ఆదుకుంటున్నదన్నారు. సీఎం కేసీఆర్ గతంలో రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నిలబెట్టుకున్నారన్నారు. సీఎం కేసీఆర్ రైతు బాంధవుడని, రైతు పక్షాన మాటతప్పని గొప్ప నాయకుడు అని కొనియాడారు. రైతుల తరపున సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చండి పాఠశాలకు ల్యాప్ టాప్ అందజేత

నవ తెలంగాణ-నర్సాపూర్



శివంపేట మండల పరిధిలోని చండి గ్రామంలోని పాఠశాలకు గురువారం. జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుంచి ల్యాప్ టాప్ ను అందజేశారు. అయితే పాఠశాలకు వాటర్ ఫిల్టర్ మిషన్ కావాలని పాఠశాల ఉపాధ్యాయులు, జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాను కొరగా వెంటనే ఆయన స్పందించి త్వరలో అందజేస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లం, మాజీ సర్పంచ్ సంజీవ, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మె హరా బేగం, వామన్ శర్మ, సంతోష్ కుమార్ గుప్తా, రోహిణి, రంజిత్ రెడ్డి , అరుణ పాల్గొన్నారు.

నూతన ఎస్ఐకి ప్రశంసలు వెల్లువ

నవతెలంగాణ- కొల్చారం



కొల్చారం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ఇటీవల మహమ్మద్ గౌస్ పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయనకు గత రెండు రోజులుగా మండలంలోని వివిధ గ్రామాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించటంతోపాటు ప్రశంసలు కురిపిస్తున్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని, మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ మహమ్మద్ గౌస్ కోరారు. ఎస్ఐని సన్మానించిన వారిలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్ గౌడ్, బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు సంతోష్ రావు, ఆత్మకమిటి డైరెక్టర్ అంజనేయులు, నాయకులు రాజాగౌడ్, గడ్డమీది నర్సింహులు, సోమ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యత కూడిన బోధన అందించాలి

నవ తెలంగాణ-రేగోడు : విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన బోధన అందించాలని డీఈఓ రాధా కిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మండల కేంద్రమైన రేగోడులోని ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నైపుణ్యతతో కూడిన బోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన్ రావు, ఎంఈఓ బుచ్చా నాయక్, పిఆర్టియు మండల అధ్యక్షులు అంజి బాబు, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఎంఈఓ కంప్యూటర్ ఆపరేటర్ సిద్దప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం













నవ తెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా గురువారం మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బాంధవుడని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటి చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఎన్ని కష్టాలొచ్చినా రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టుబడి రైతులకు రుణమాఫీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, కిషోర్, జయరాజ్, ఆర్ కె శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజగౌడ్, నాయకులు గూడూరి అరవింద్, మధుసూదన్ రావు, మోచి కిషన్ కసాపురం మధు, కొండ శ్రీను, బాణీ, జుబేర్, సంగా శ్రీకాంత్, నగేష్, బీఆర్ఎస్వి నాయకులు కసాపురం కిరణ్, బత్తుల ప్రసాద్, సురేష్, సోను అరుణ్, సాయిబాబా, దిలీప్, చందు, వినయ్, హసన్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమం కోసం పాటుపడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతిగా పాలన కొనసాగిస్తున్నట్టు ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం సీఎం కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేపట్టి నేటి నుంచే అమలు చేస్తున్నట్టు ప్రకటించడంతో రైతుల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. రుణమాఫీ ప్రకటనతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు గురువారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయం వద్ద రుణమాఫీ సంబరాలను చేపడుతున్నట్టు అందులో భాగంగానే కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేయడం లాంటి పథకాలతో ఆదుకుంటున్నట్టు తెలిపారు. రైతులు పండించిన పంటను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కొనలేమని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పంటనుకొని రైతు పక్షపాతిగా కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి వెంకటేష్ బుక్క విజయ్ కుమార్, పార్టీ నాయకులు రైతులు సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేయడం సంతోషదాయకమని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సురప్ప నరేందర్ రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతాంగానికి రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. కేంద్రం నుంచి నిధులు రాక కరోనా మహమ్మారి వలన కొంత జాప్యం జరిగిందన్నారు. రైతులే దేశానికి పట్టు కొమ్మలని రైతులందరూ బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : రాష్ట్ర పప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటన చేయడంతో మండల కేంద్రంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి టపాకాయలు పేల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించడం గొప్ప విషయమన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతు బీమా,రైతుబంధు, ఉచిత కరెంటు అందిస్తూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతులకు అండదండగా ఆపద్బాంధవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు అమరసేనారెడ్డి, నిజాంపేట సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, ఉప సర్పంచ్ బాబు, రైతుబంధు కోఆర్డినేటర్ బీజ్జాసంపత్, చంద్రయ్య పార్టీమండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నాగరాజు,ఎంపీటీసీలు బాలైడ్డి,లద్ద సురేష్, రామయంపేట మార్కెట్ కమిటీ సభ్యులు వై వెంకటేశం, రెడ్డి శెట్టి రవీందర్,సొసైటీ డైరెక్టర్లు అబ్దుల్ అజీజ్, స్వామి గౌడ్,యూత్ అధ్యక్షులు మావురం రాజు, మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్,రాములు గౌడ్, సిద్ధరాం రెడ్డి, తిరుమల గౌడ్,లక్ష్మణ్, పాల్గొన్నారు.

నవ తెలంగాణ-టేక్మాల్ : గ్రామ గ్రామాన రైతులు సంబరాలను చేసుకుంటూ కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం మండల కేంద్రమైన టేక్మాల్‌లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్‌లు మాట్లాడారు. సకాలంలో రైతులకు రుణమాఫీ చేసినందుకు రైతులు కేసీఆర్‌కు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు సలీం, ఎంపీపీ చింతల స్వప్న రవి, టేక్మా సర్పంచ్ సుప్రజా భాస్కర్, కిష్టయ్య సలావుద్దీన్‌లు ఉన్నారు.

నవతెలంగాణ-చేగుంట : ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిన మహనీయుడని, రైతుల బాంధవుడని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు, సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్‌లు అన్నారు. రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంగళరావు ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అయితే వెంకటలక్ష్మి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యదగిరి, నాయకులు సత్యనారాయణ, రమేష్, ఆనందం, ఎరుకలి లక్ష్మణ్, స్వర్గం సిద్దిరాములు, ఎండి నదీమ్, నజీర్, కొండల్ రెడ్డి, పట్నం తానేష, అంజా గౌడ్, లక్ష్మీనారాయణ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-రేగోడు : రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించడంతో గురువారం రేగోడులోని గాంధీ చౌక్ వద్ద బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ , బీఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచులు నరసింహులు, సిద్ధారెడ్డి, ఎంపీటీసీ నర్సింలు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి సర్దార్, మాజీ కోఆప్షన్ మోయిజోద్దీన్ .నాయకులు కృష్ణమూర్తి యాదవ్ , కోట సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు





నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ సబిత, మండల ఆరోగ్య అధికారి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ మాత్రలు అందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారం పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ సబిత డాక్టర్ వై రవికుమార్‌ల చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సబిత మాట్లాడుతూ చిన్నారులు అనారోగ్యానికి గురికాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించాలనేదే సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిల లక్ష్యమన్నారు. బాల్యంలో అనారోగ్యానికి గురైతే భవిష్యత్తులో ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుందన్నారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన నీటిని తాగాలన్నారు. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. ఆహార పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలను కప్పి ఉంచాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యనారాయణ, నార్సింగి ప్రాథమిక ఆరోగ్య వైద్య బృందం, హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ గౌడ్, ఏఎన్ఎం లు, పాఠశాల ఇంచార్జ్ వేణుగోపాల్, పాఠశాల టీచర్ శ్రీధర్ రెడ్డి, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ చిన్న శంకరంపేట

మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో గురువారం నులి పురుగుల దినోత్సవ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రిపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కారమని ప్రతి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలు వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుళ్ళ దయానంద్ యాదవ్, ఐసిడియస్ సూపర్వైజర్ శివకుమారి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్, తల్లులు పిల్లలు గర్భవతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో గురువారం జాతీయ నూలు పురుగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంవత్సరం పిల్లల నుంచి 18 సంవత్సరాల వయసు గల వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు స్కూల్ టీచర్లు గ్రామ పెద్దలు సర్పంచ్ అనిల్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు ధర్మారెడ్డి ,పెంటయ్య , గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు అక్కల దుబ్బరాజు,నందు, మహిపాల్, కిష్టయ్య , రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం





నవతెలంగాణ-వెల్దుర్తి : బిడ్డ పుట్టిన వెంటనే మర్రిపాలు త్రాగించాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలో మంగళపర్తి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో అంగన్వాడి టీచర్ సుమలత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలని సూచించారు ముర్రుపాలలో వ్యాధినిరోధక శక్తి ఉంటుందన్నారు. తల్లికి బిడ్డకు మధ్య చక్కటి అనుబంధం పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలన్నారు. ఏడు నెలల నుంచి అనుబంధ ఆహారం పెంచుతూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలన్నారు తల్లిపాలలో అన్ని రకాల కొవ్వు మాంసకృతులు పోషకాలు ఉంటాయన్నారు. అనంతరం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రను వేశారు. ఎంపీటీసీ అడివయ్య అంగన్వాడి టీచర్ సుమలత, వెంకటలక్ష్మి , మంజుల, మేఘమాల ఏఎన్ఎం ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తల్లిపాలే పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్వైజర్ పుష్పలత అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని రామోజీ పల్లి అంగన్వాడి-2 సెంటర్లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి ఆమె అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి
నవతెలంగాణ - నిజాంపేట



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన దండు సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతినికి బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఉన్నందున అతని కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళల కాపాడుకుంటుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు అనేది కుటుంబానికి బాసటగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన పెద్ద పైడి తిరుమలరెడ్డి, గెరిగంటి శ్రీకాంత్‌ల కుటుంబాలను పరామర్శించి శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధ రాములు, సర్పంచ్ గెరిగంటి అనూష, లక్ష్మినర్సింలు,ఉప సర్పంచ్ బాబు, సొసైటీ చైర్మన్లు బాపురెడ్డి,అందే కొండల్ రెడ్డి,మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,వై. వెంకటేశం, మావురం రాజు, రెడ్డి శెట్టి రవీందర్,సంగు స్వామి,సంపత్, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్,, రాజు, వెంకటస్వామి, రాముల గౌడ్, అబ్దుల్, తిరుమల గౌడ్,, లక్ష్మణ్,సిద్ధరాం రెడ్డి పాల్గొన్నారు.

చర్లపల్లిలో కార్డెన్ సెర్చ్



నవతెలంగాణ-వెల్దుర్తి : మండల పరిధిలో చర్లపల్లి గ్రామంలో గురువారం ఉదయం ఏడు గంటలకు తూప్రాన్ సీఐ శ్రీధర్, వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్ గౌడ్ పర్యవేక్షణలో తూప్రాన్ సర్కిల్ ఫోర్స్‌తో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ మాట్లాడారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు తూప్రాన్ సర్కిల్ పరిధిలో కమ్యూనిటీ కనెక్టివిటీ పెంపొందించేందుకు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సెర్చ్‌లో ఎటువంటి పత్రాలు లేకుండా ఉన్న 23 మోటార్ సైకిళ్లను గుర్తించి సీజ్ చేశారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల్లో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తూప్రాన్ ఎస్ఐ శివానందం మనోరబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి, 50 మంది పోలీసులు, స్థానిక సర్పంచి అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-చేగుంట

తల్లిపాల వారోత్సవాలలో భాగంగా చిన్న శివునూర్ సర్పంచ్ కొటారి అశోక్ దంపతులు అంగన్వాడి కేంద్రంలో గురువారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పిల్ల నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొటారి అశోక్, అంగన్వాడీ టీచర్ మాధవి, ఆశ వర్కర్ ఇందిర ,పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



నవతెలంగాణ-మిరు దొడ్డి

విద్యార్థుల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఎంపీపీ సాయిలు, డాక్టర్ సమీనా సుల్తానా అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నిర్మూలన మాత్రలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 19 సంవత్సరాల లోపు విద్యార్థులు ప్రతి ఒక్కరు నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మాత్రలు పంపిణీ చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. విద్యార్థులు చేతి శుభ్రతతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంజిరెడ్డి, లింగం, సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

వరద బాధిత కుటుంబాల కోసం సహాయ నిధి సేకరణ

నవతెలంగాణ-చేర్యాల



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అనేక కుటుంబాలు అతలాకుతలం అయ్యాయని, భారీగా ప్రాణ నష్టం జరిగిందని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వరద బాధితుల కుటుంబాలకు సహాయ నిధి సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ పంటలు నీట మునిగాయని, రాష్ట్ర ప్రభుత్వం వరద నష్టానికి కేటాయించిన 500 కోట్లు సరిపోవని, ఈ విపత్తు నష్టపరిహారం కోసం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి 2 వేల కోట్లు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కొంగరి వెంకట మావో, రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీహరి, గొర్రె శ్రీనివాస్, ఎండి కరీం, గుండ్ర రవీందర్, కత్తుల నరసింహారెడ్డి, యాడారం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే సీఎం కేసీఆర్ లక్ష్యం









నవతెలంగాణ-చేర్యాల

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు.సీఎం రైతుల రుణమాఫీ నిర్ణయం తీసుకోవడం పట్ల బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, రైతులలో కలిసి గురువారం చేర్యాల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట సీఎం కేసీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరుణాకర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్దే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపెడుతుందన్నారు. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకు గారి స్వరూప, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్,పుర్మ వెంకట్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ తాడం రంజిత, జిల్లా సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ తాటికొండ సదానందం, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల స్థానిక అంబేద్కర్ చౌరస్తాలు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ప్రకట సంతోషకరమైన విషయమని అందులో భాగంగానే మండల రైతు కేంద్రాల్లో కూడా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పనగట్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ రైతుల కోరికలు తీర్చే కల్పవల్లి అని అన్నారు. రైతులకు ఎలాంటి పథకాలు ప్రవేశ పెడితే రైతులు ఆర్థికంగా ఎదుగుతారో బాగా తెలుసని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతుల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో డబల్ ఇంజన్ సహకారం అని చెప్పుకునే రాష్ట్రంలో కూడా లేనటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలేశం గౌడ్ ,సర్పంచులు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సభ్యులు ఉన్నారు.

నవతెలంగాణ-తొగుట

రైతు సోదరులకు రుణమాఫీ చేస్తూ సీఎం కేసీఆర్ చారిత్రక నిర్ణయం తీసుకున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొ న్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ చేసినందుకు మండల రైతుల పక్షాన సీఎం కేసీఆర్,రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.రుణ మాఫీ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతతో మండలంలోని అన్ని గ్రామాల్లో, రైతు వేదికల్లో రైతులు, ప్రజాప్రతినిధులు,మండల,గ్రామ రైతు బంధు అధ్యక్షులు,మార్కె ట్ కమిటీ,సొసైటీల పాల క వర్గం సభ్యులు,రైతు సోదరులు,బీఆర్ఎస్ శ్రేణు లు అందరు కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పాలాభి షేక కార్య క్రమం నిర్వహించాలని పిలుపు నిచ్చారు.సీఎం కేసీఆర్ గారి ఆధ్వర్యంలో చేపడు తున్న రైతు హిత కార్యక్రమాలను మరోసారి రైతు లకు తెలి యజేస్తూ సంబురాలు నిర్వహించుకోవా లని కోరారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాతే సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బంధు ద్వారా ఏడాదికి ఎకరాకు రూ.10 వేలు పెట్టుబడి సాయం చేయడం గొప్ప విషయం అన్నారు.మిషన్ కాకతీయ ద్వారా చెరువు కుంటల పునరుద్ధరణ,ప్రాజెక్టుల నిర్మా ణం,రైతు బీమా రూ.5లక్షలు,సమయానికి ఎరువులు,విత్తనాల పంపిణీ,రైతు వేదికల నిర్మాణం, నేడు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ జరుగుతున్న రైతు సంక్షేమ కార్యక్రమా లు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నాయని హర్షం వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

రైతుల కోసం నిరంతరం పరితపించే నాయకుడు కేసీఆర్ సీఎంగా ఉండటం తెలంగాణ ప్రజల అదృష్టమని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ వంగ నాగిరెడ్డి, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు రైతు రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయిలో అవార్డు పొందిన శ్రీచైతన్య విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



అంతర్జాతీయ స్థాయిలో నాసా వారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ వివిధ రకాల ప్రాజెక్టుల సేకరణలో రంగధాంపల్లి శాఖ- 3కి చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ పోటీల్లో అట్లాస్ స్పేస్ కాలనీ ప్రాజెక్టును తయారుచేసి విద్యార్థులు ఆన్‌లైన్‌లో నాసా వారికి పంపించినట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా అంతరిక్షంలో వాతావరణము ఎలా ఉంటుంది.. అక్కడ జీవన మనుగడ ఎలా ఉంటుంది అన్న అంశంపై పరిశోధన ప్రాజెక్టును విద్యార్థులు తయారు చేయగా.. ఈ ప్రాజెక్టును నాసా వారు స్వీకరించి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతిగా ఎంపిక చేసి మెరిట్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి రెడ్డి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి వచ్చినందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, రీజనల్ ఇంచార్జ్ రాజు , అకాడమిక్ కోఆర్డినేటర్ నాయుడు, అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ ఇంచార్జ్ హనుమాన్, సి-బ్యాచ్ ఇంచార్జ్ అశోక్, ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి, సరిత, ఏ.ఓ రాము, పి ఈ టి-లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా కార్యదర్శి నియామకం

నవతెలంగాణ-తొగుట



జాతిని ఐక్యం చేస్తూ ముదిరాజ్ అభ్యున్నతికి పురోగతికి కృషి చేస్తానని తెలంగాణ ముదిరాజ్ మహా సభల సిద్దిపేట జిల్లా కార్యదర్శి వెల్బల స్వామిముదిరాజ్ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని ఎల్లారెడ్డి పేట ఎంపీటీసీ వెల్బల స్వామి ముదిరాజును ఏకగ్రీవంగా నియమిస్తు బుధవారం రాష్ట అధ్యక్షు డు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో తెలంగాణ ముదిరాజ్ మహాస భల సిద్దిపేట జిల్లా కార్యదర్శిగా నియమించిన రాష్ట అధ్యక్షుడు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ కు కృతజ్ఞతలన్నారు. జాతిని ఐక్యం చేస్తూ ముదిరాజ్ అభ్యున్నతికి పురోగతికి కృషి చేస్తానని తనపై నమ్మకంతో పదవి కట్ట పెట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహా సభల మండల అధ్యక్షుడు ఉల్లెంగల సాయికుమా ర్ ముదిరాజ్,నాయకులు మెట్టు స్వామి,మష్టి రమేష్,శ్రీను,లచ్చోళ్ళ గణేష్ పాల్గొన్నారు.

ఏ కష్టమొచ్చినా చెప్పండి

నవతెలంగాణ-దుబ్బాక



చెల్లాపూర్ 2 వ వార్డ్ ప్రజలు ఏ కష్టమొచ్చినా తనకు చెప్పాలని అండగా తానుంటానని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి అన్నారు.గురువారం దుబ్బాక పురపాలిక పరిధిలోని చెల్లాపూర్ 2వ వార్డులో రైతు రుణమాఫీ ప్రకటనను హర్షిస్తూ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభి షేకం చేశారు.వారు మాట్లాడుతూ,సీఎం కేసీఆర్ రైతుబిడ్డ అని,రైతుల కష్టాలు తెలిసినవాడు కనుకే రూ.1 లక్ష రుణమాఫీని ప్రకటించాడని కొనియాడారు.సీఎం కేసీఆర్,జిల్లా మంత్రి హరీష్ రావు,మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రుణమాఫీ విషయంలో బ్యాంకు అధికారులు ఇబ్బంది పెడితే తనకు చెప్పాలని అధికారులతో మాట్లాడి రైతన్నలకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు,వార్డ్ ప్రజలు,రైతులు ఉన్నారు.

ఎన్నికల వస్తే తప్ప రుణమాఫీ గుర్తు రాలేదా?

నవతెలంగాణ- గజ్వేల్



ఎన్నికలు వస్తే తప్ప ప్రజా సంక్షేమం గుర్తుకురాదా అని,రైతు రుణమాఫీ ఏ విధంగా చేస్తారో రైతులకు వివరించాలని పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాటి జశ్వంత్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం కోసం అమలు కానీ హామీలు ఇస్తూ, ప్రజలను ఆశల పల్లకిలో ముంచుతున్న బిఆర్ఎస్ కి వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్,జగదేవ్పూర్,మర్కుక్,దుబ్బాక నియోజకవర్గంలోని రైతులకు ఇప్పటివరకు కూడా రుణమాఫీ జరగలేదన్నారు. రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకాన్ని ఏకకాలంలో అమలుచేయాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికల ఎత్తుగడలో భాగంగానే ఏ కొత్త నాటకానికి కేసీఆర్ తెరలేపడరని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్సి న్యూస్ పిసిసి మహిళా కార్యదర్శి మమతా రెడ్డి మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అజ్గర్, దేవేందర్ కృష్ణారెడ్డి ఉన్నారు

ఓటాబందీ వీఆర్ఏలపై చిన్నచూపు తగదు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం

నవతెలంగాణ-మిరు దొడ్డి



ఓట బంది వీఆర్ఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూడం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజేశం అన్నారు. మిరుదొడ్డి, భూంపల్లి మండల కేంద్రంలో ఓటాబందీ వీఆర్ఏలు నిరసన వ్యక్తం చేశారు. వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 81 వెంటనే రద్దు చేయాలన్నారు. ఓట బంది వీఆర్ఏల పొట్ట కొట్టే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సూచించారు. వీఆర్ఏలు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలపడంతో పాటు ర్యాలీ నిర్వహించి అధికారులకు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నరసింహులు రాజయ్య మల్లేశం చంద్రం ముత్యాలు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులకు సీఎం కేసీఆర్ పెద్దపీట



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజుల అందరికీ పెద్దపీట వేస్తున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గం లో 80 సొసైటీలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గం లో 3000 మందికి మంత్రివర్యులు హరీష్ రావు చేతుల మీదుగా ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. రాబోయే కొన్ని రోజులలో సిద్దిపేట జిల్లా మత్స్యకార సొసైటీలో గజ్వేల్ నియోజకవర్గం లోని ముదిరాజులకు డైరెక్టర్లుగా స్థానం కల్పిస్తామన్నారు. ముదిరాజులందరూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ వైపు ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మత్స్యకార కార్మికులందరికీ ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో పూడికలు తీయడం జరిగిందన్నారు. తద్వారా నీటి నిల్వ ద్వారా మత్స్య పరిశ్రమ పెరిగిందన్నారు కాళేశ్వరం మల్లన్న సార్ కొండపోచమ్మ సాగర్ రంగనాయక సాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేసి చెక్ డ్యాముల నిర్మాణం చేసి రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించడమే కాకుండా ప్రతి ఏటా 100 కోట్ల రూపాయలతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, జిల్లా ఫిషరీస్ డైరెక్టర్, పడిగే రాజు, దాసరి నరేష్, రాజు, సత్యనారాయణ, కొట్టాల రాజు, వీర శ్రీనివాస్ నియోజకవర్గం నుండి మత్స్యకార సొసైటీ సొసైటీల అధ్యక్షులు ఉన్నారు.

గణిత సామర్థ్యాల శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని ఉపాధ్యాయులకు మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధన పై శిక్షణ కార్యక్రమాన్ని మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులు గా నిర్వహిస్తున్నారు.గురువారం ఈ శిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు ప్రశాంత్ సందర్శించి, తగు సహాలను ఉపాధ్యాయులకు ఇచ్చారు.ఈ కార్యక్రమం మండల మానిటరింగ్ ఆధికారి సుగుణాకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. శిక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి , రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యులు ప్రశాంత్ కుమార్ , సందర్శించి శిక్షణ శిబిరంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు తోడ్పడాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి , రామకృష్ణారెడ్డి , శ్రీనివాస చారి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ,తదితరులున్నారు.

ముర్రుపాలు బిడ్డకు మేలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం అంతక పేట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ లావణ్య రాజిరెడ్డి, సూపర్వైజర్ రేణుక హాజరై మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అన్నారు. పుట్టిన వెంటనే తప్పనిసరిగా బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ముర్రుపాలు వ్యాధి నిరోధక టీకా అని తెలియజేశారు. తప్పనిసరిగా పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలని అన్నారు. పిల్లలతో పాటుగా తల్లి కూడా పౌష్టికాహారం తిని ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డకు కూడా పాలు సమృద్ధిగా అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అమరావతి, శారద, సమ్మమ్మ, పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యల సాధన కోసం 5న ధర్నా



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణలోని గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ఆగస్టు 5న రాష్ట్రస్థాయిలో తలపెట్టిన ధర్నాకు హాజరుకావాలని సమాయత్తం చేస్తూ జిల్లా లోని గజ్వేల్ మండలంలోని గురుకుల పాఠశాలాలను టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, జిల్లా కార్యదర్శి. రవీందర్, కార్యదర్శి రాజీ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థలకు పోటీగా విద్యానందిస్తున్న గురుకుల పాఠశాలలు సొంత భవనాలు లేక వసతుల లేమితో కొట్టుమిట్టాడుతుండగ బోధనా మరియు బోధనేతర సిబ్బంది తమ విధుల నిర్వహణలో పలు సమస్యలు ఎదుర్కొంటూ మానసిక వత్తిడికి గురి అవుతున్నారని, పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కానందున పాఠశాల మరియు జిల్లా స్థాయిలో నిరసనలు చేసిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకపోవడంతో ఈ నెల 5 న రాష్ట్ర స్థాయిలో ధర్నా చేపడుతున్నామని సమస్యల సాధనకు తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని క విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి ఇంటికీ మొక్కలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి మొక్కలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు.గురువారం హుస్నాబాద్ మండలంలోని వంగరామయపల్లి గ్రామంలోని నర్సరీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇంటింటికి మొక్కల పంపిణీకి సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపడతామన్నారు. అనంతరం గ్రామంలో నిర్మించే నూతన గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగ విజయలక్ష్మి, ఏపీవో పద్మ, కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

మర్కుక్ ఎస్ఐని కలిసిన ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన ఎస్ఐగా డి.శంకర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. గురువారం ఎంపీటీసీ ఫోరం మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో దామరకుంట సర్పంచ్ గాయత్రీ బాలనర్సయ్యగజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్,, ఉపసర్పంచ్ పత్తి ఆంజనేయులు, నాయకులు మేర క్రిష్ణ ,సాయి కుమార్ గౌడ్, లతీఫ్ తదితరులున్నారు.

నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

నులి పురుగుల నిర్మూలన జాతీయ దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలోని సోషల్ వెల్ఫేర్ టీఎస్ ఆర్ జె సి స్కూల్ ,కాలేజీలలో విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ ఎల్లం స్థానిక ఎంపీటీసీ నాగుల స్రవంతి ప్రశాంత్ లు మాట్లాడుతూ వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కండ్లకలక ఇన్ఫెక్షన్ పై ఆందోళన వద్దు కండ్లు ఎర్రబడటం, నీరుకారడం, వాపు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలని సూచించారు. స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులకు సూచనలు చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి, నిమ్మ జనార్ధన్ రెడ్డి, నిమ్మశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలి



నవతెలంగాణ - సిద్దిపేట

ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని సిద్దిపేట తెలంగాణ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు ఏ అరవింద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 6,7 వ తరగతి చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో ఉచితంగా బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్ కు దీటుగా నాణ్యమైన విద్య అందుతుందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో సైతం పాల్గొనాలన్నారు. విద్యార్థులు జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సుఖేందర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్లం యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బగవంతయ్య, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన శ్రీన్నకు కృతజ్ఞతలు



నవతెలంగాణ-తొగుట

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా మరొక్క సారి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలని లింగాల కృష్ణ అన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుగా రెండవ సారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరు కు శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొండ పాక విజయ్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలి పారు.నా పై నమ్మకంతో అవకాశమిచ్చిన పార్టీకి కట్టుబడి పనిచేస్తానని, మండల దళిత నాయకు లకు, ప్రజలకు అందుబాటులో ఉండి వాళ్ళ కష్టా సుకలలో తోడుగా ఉంటన్నని అన్నారు.రాబోయే ఎన్నికల్లో చెరుకు శీనన్న విజయంకోసం కష్ట పడి పనిచేస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎస్సీ విభాగం మండల,గ్రామ నూతన కమిటీ లను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ పీ గాంధారి లత నరేందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు అక్కం స్వామి,ఫిషర్ మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు.నులిపురుగుల నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ బంగారయ్యకు ఎమ్మెల్సీ ఫారుక్ పరామర్శ



నవ తెలంగాణ- దుబ్బాక

పదవ వార్డ్ కౌన్సిలర్ కూరపాటి బంగారయ్య మనుమడు భగీరత్ మరణించడం బాధాకరమని ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ విచారం వ్యక్తం చేశారు.గురువారం లచ్చపేటలో కౌన్సిలర్ బంగారయ్య,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కూరపాటి రవికాంత్ ను ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పరామర్శించారు.బంగారయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల దేవేందర్ ఉన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ-ములుగు: రైతు రుణాలను మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిండటంతో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ మెదక్ డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నరసింహారెడ్డి , రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ భాష పిఎసిఎస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి ఎంపిటిసిలపురం అధ్యక్షుడు లింగారెడ్డి సర్పంచుల పోరం అధ్యక్షుడు గణేష్ గుప్తా ఎంపీటీసీలు సర్పంచులు సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్, అంజన్ గౌడ్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు

దత్తగిరిని సందర్శించిన టీఎస్‌టీపీసీ చైర్మన్ మఠం బిక్షపతి

నవతెలంగాణ - ఝరాసంగం

మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో గల శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో గురువారం తీర్థ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సాహక సంస్థ చైర్మన్ మఠం బిక్షపతి, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ లు హాజరయ్యారు. ముందుగా వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రుద్ర సహిత దత్త యజ్ఞం, పూర్ణాహుతి, ఆధ్యాత్మిక సభలో వారు పాల్గొన్నారు. మఠం బిక్షపతి నూతనంగా చైర్మన్ పదవి చేపట్టిన నేపథ్యంలో ఆశ్రమ పీఠాధిపతులు శాలువా, పూలమాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు మాతృశ్రీ అనసూయ మాత, అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి, జహీరాబాద్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రాధా బాయ్, దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల కోసమే వికలాంగుల సంక్షేమాలు



నవతెలంగాణ-కంగ్టి

రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్నాయనే నేపథ్యంలోనే వికాలంగుల సంక్షేమ పథకాలు గుర్తుకొస్తున్నాయని దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు భూరెలక్ష్మన్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల వేళ వికలాంగులకు సంక్షేమ పథకాల పేరుతో సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవకుమార్, శ్రీధర్, నవీన్, భరత్ కుమార్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

భారీగా వరద నీరు



- నిలిచిన రాక పోకలు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

భారీగా వరద నీరు పారడంతో రాకపోకలకు పాదచారులు, వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శివారు ప్రాంతమైన ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు పక్కన విద్యా సంస్థలు, కాజిపల్లి, మల్లంపేట,శంభీపూర్ ప్రజలు రద్దీగా ఉండే ఈ రోడ్ లో భారీ గా వరద నీరు నిలిచి రాక పోకలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఆయిల్‌పామ్ సాగు రైతులకు మేలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

అధిక దిగుబడి ఇచ్చే ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారికి డ్రిప్ సైద్యం ఎస్సీ ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం బిందు సేద్యం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డప్పుర్, మల్గి, మామిడిగి, హుసేల్లి, టేకుర్, గుంజేటిలో రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. గ్రామ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు అజ్మత్ పాషా, మమత, సాయిలు, షరీఫ్, నికిత, సర్పంచులు రవి కుమార్, చంద్రప్ప ఉన్నారు.

దళిత బంధు అర్హులకు దక్కాలంటూ గాంధీ విగ్రహానికి విజ్ఞప్తి



నవతెలంగాణ-జిన్నారం

అర్హులైన వారికి దళిత బందు పథకం చెందాలంటూ బుధవారం పలు గ్రామాల వారు జిన్నారం మండల పరిషత్ లోని ఎంపీడీవో కార్యాలయంలో గల గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత బంధు పథకం అర్హులకు దక్కకుండా పోతుందంటూ అండూర్, నల్తూర్ ,జంగంపేట గ్రామాలకు చెందిన పలు దళిత కుటుంబాలు ఎంపీడీవో కార్యాలయం చేరుకొని తమ నిరసనను వ్యక్తం చేశారు. దళిత బంధు పథకం కిందట ఆరులైన వారందరికీ ప్రతి గ్రామంలో పథకం అందేలా చూడాల్సిన బాధ్యతను ప్రభుత్వం గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.

మంత్రికి కృతజ్ఞతలు



నవతెలంగాణ-జహీరాబాద్

తనపై నమ్మకంతో నాకు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవి రావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్, పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ గారికి, స్థానిక శాసనసభ్యులు మాణిక్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ స్టేట్ ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మొహ్మద్ తన్వీర్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఉచిత న్యాయ సేవా సంస్థ కార్యదర్శి హనుమంతరావు



నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉచిత న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి హనుమంతరావు సూచించారు. గురువారం స్థానిక మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జిల్లా, మండల ఉచిత న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో ప్రతి ఒక్కరికి అవసరమయ్యే చట్టాలను ప్రభుత్వాలు తీసుకువచ్చాయని, వాటిని సద్వినియోగపరుచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉచిత న్యాయ సేవా సంస్థలు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాయన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. చట్టాల పట్ల ఏమైనా సహాయం కోసం ఉచిత న్యాయ సేవా సంస్థలు ఆశ్రయించాలన్నారు. ఫోక్సో , ఇతర చట్టాల గురించి ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

రైతు బీమాకు 5వ తేదీ వరకు గడువు



నవతెలంగాణ-జోగిపేట

రైతుబీమా పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 5వ తేదీ వరకు గడువు ఉందని, రైతులు దరఖాస్తు చేసుకోవాలని అందోలు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయరత్న తెలిపారు. గురువారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రైతులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.5 లక్షల బీమాను వర్తింపజేసేందుకు రైతు భీమా పథకాన్ని అమలు ప్రవేశపెట్టిందన్నారు. మండలంలో 5 ఎకరాలలోపు ఉన్న రైతులు 3883 మందికి గాను ఇప్పటివరకు 1353 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, మిగతా 2530 మంది దరఖాస్తులు చేసుకోలేదని ఆమె తెలిపారు. 5 ఎకరాలపైన 355 మంది రైతులకు గాను కేవలం 67 మంది రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోగా, మిగతా 288 మంది రైతులు దరఖాస్తు చేసుకోలేదన్నారు. కొత్త పట్టాదారులు 1733 మంది ఉండగా, వీరిలో 887 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, మిగతా 846 మంది రైతులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉందని అమె తెలిపారు. ఇప్పటికైనా మిగిలిపోయిన రైతులు ఈ నెల 5వ తేదీ మధ్యాహ్నం వరకు రైతు బీమా కోసం తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. సంబంధిత ఏఈవోలు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు.

మెటల్ కుంటలో పరిశుభ్రతపై దృష్టి



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మెటల్ కుంట గ్రామంలో పారిశుధ్యంలో భాగంగా మురుగు కాల్వల పక్కన ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించడానికి మందు పిచికారీ చేయించినట్లు సర్పంచ్ పీటర్ రాజు తెలిపారు. గ్రామ ప్రజలు పరిశుభ్రత పాటించాలని సూచించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టినట్లు మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు ఎస్ సి కాలనీ, 19వ వార్డు పోచమ్మ బస్తి ల్లో నీటి ఎద్దడి నివారణ చర్యల్లో భాగంగా నూతన బోర్ మోటార్ల ను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి ,కౌన్సిలర్లు వేణు పాల్ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి ఆర్ ఓ శ్రీధర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రశాంత్,శానిటేషన్ ఇన్స్పెక్టర్ వినోద్,ఆయా కాలనీల వాసులు సంతోష్ రెడ్డి ,సాయిబాబా,నరేందర్ రెడ్డి ,ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన చెరువుల అలుగులు నిర్మించండి



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండలంలో భారీగా కురిసిన వర్షాలుకు వరదల దాటికి కూలిన అలుగులు దెబ్బతిన్న చెరువు గోడలను వెంటనే పునరుద్దించాలని సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఊట్ల సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఊట్ల గ్రామంలో ఊట్ల పెద్ద చెరువు, బామన్ చెరువులను అలుగులు గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. ఓట్ల నుండి మంగంపేట్ వెళ్లే విద్యార్థులు ఎప్పుడు కూలుతుందో తెలియని తెలియని సిసి రోడ్డుపై వెళ్లాల్సి వస్తుందన్నారు . దెబ్బతిన్న అలుగులను అలుగులను అదేవిధంగా వదిలేస్తే చెరువు కట్ట తెగిపోయే అవకాశం ఉందంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి పెద్ద చెరువు బామన్చెరువులకు అలుగులకు సిసి రోడ్లకు మన మత్తు పనులు చేపట్టాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో బొగురు సత్యనారాయణ, బిక్షపతి, కర్రే నాగరాజు, బొగురు బాలేష్, డి సాయి, కృష్ణ, కొప్పెర సాయి కుమార్, మత్స్యశాఖ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంపు కార్యాలయంలో కొండాపూర్ మండలానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు రూ.682500/- రూపాయల విలువ చేసే చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది అని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందన్నారు. సిఎం కెసిఆర్ పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు అని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సిఎం సహాయ నిధి నుంచి అందివ్వడం జరిగిందన్నారు. పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎక్కువ మొత్తంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ ,శ్రీకాంత్ రెడ్డి , మాణిక్ ప్రభూ, కొండాపూర్ వైస్ ఎంపీపీ ,వెంకటేశ్వర్లు , మధుసూదన్ ,ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచ్ లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రుణమాఫీ ప్రకటించడంతో హర్షం



నవతెలంగాణ-న్యాల్‌కల్

సీఎం కేసీఆర్ రైతుల రుణమాఫీ చేస్తామని ప్రకటించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గురువారం హద్నూర్ సొసైటీ డైరెక్టర్ భారాస గ్రామ అధ్యక్షుడు మాతంశెట్టి ప్రవీణ్ మాట్లాడారు. రైతుల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్



నవతెలంగాణ-జహీరాబాద్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేమని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. రైతు రుణమాఫీ చేయడం హర్షణీయమన్నారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో టిఆర్ఎస్ నాయకులు నరోత్తం, ఢిల్లీ వసంత్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బాబి, యాకూబ్ ,తట్టు నారాయణ, మహిళా నాయకులు మాణిక్యమ్మ, మంజుల, కాజోద్దీన్, మహంకాల్ సుభాష్ గుప్తా, వైద్యనాథ్‌లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఢిల్లీ వసంత్

- రూ.ఇరవై వేల ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ - ఝరాసంగం

ఝరాసంఘం మండలం బిడకన్న గ్రామానికి చెందిన మరియమ్మ, దేవదాస్ దంపతులు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన విషయం విదితమే. అంత్యక్రియల అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఢిల్లీ వసంత్ బృందం, అంత్యక్రియల ఖర్చులు తాను ఇస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే గురువారం బిడకన్య గ్రామాన్ని సందర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబానికి భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివశంకర్, ఢిల్లీ వసంత్ బృందం సభ్యుల ం, యల్. జనార్ధన్, బిల్లి పురం మాధవ్ రెడ్డి, పెద్ద గొల్ల మహీపాల్ యాదవ్, గోవింద్ రెడ్డి, డి.శంకరయ్య, పాపన్న, బాజాట్ల విష్ణు, స్టీవెన్, నాయకులు సంజీవ్, జగన్న, చెన్నారెడ్డి, పాల్గొన్నారు.

మద్యం షాపుల నిర్వాహణ కోసం రిజర్వేషన్ల ఎంపిక



జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్
నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

జిల్లాలో మద్యం షాపుల నిర్వహణకు ఎస్సీ, బిసిగౌడ కులస్తుల రిజర్వేషన్ ఎంపిక కొరకు గురువారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీ మధ్య ఎస్సీ అభివృద్ధి శాఖ, బీసీ అభివృద్ధి శాఖల అధికారుల సమక్షంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారు డ్రా నిర్వహించారు. జిల్లాలో మొత్తం 93 మద్యం దుకాణాలు ఉండగా వాటిలో 9 ఎస్సీ సామాజిక వర్గానికి మరియు 16 గౌడ కులాలకు లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేసి వాటి ఆమోదానికి రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కమిషనర్ కు పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, జిల్లా ఎస్సీ అభివృద్ధిశాఖ అధికారి కవిత, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి మురళి మరియు ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కుట్టు మిషను శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి
నవతెలంగాణ- సిద్దిపేట రూరల్

కుట్టు మిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలంలోని చిన్న గుండవెళ్ళి గ్రామంలో ఉచిత కుట్టు మిషను శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు ప్రత్యేక కృషితో మండలంలోని పుల్లూర్ , రాఘవాపూర్, చిన్న గుండవెల్లి, గ్రామాలలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. గ్రామంలో యాభై మంది మహిళలకు శిక్షణ ఇచ్చి ఉచితంగా మిషన్లు ఇస్తామన్నారు. గ్రామంలో మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్దినం చేసుకొని ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోటగిరి శ్రీహరి గౌడ్, సర్పంచ్ రఘోతం రెడ్డి, మాజీ ఎంపీపీ యాదయ్య మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం విజయ నిర్మల, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏఎంసీ డైరెక్టర్ నక్క రాజేందర్, నాయకులు తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీలో సీఎం కేసీఆర్ దిగి వచ్చేలా చేసాం



రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు
నవ తెలంగాణ - సిద్దిపేట

రైతు రుణమాఫీ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలు, నిరసన కార్యక్రమాలు వల్లే సీఎం కేసీఆర్ దిగివచ్చి, ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న రుణమాఫీని ఎట్టకేలకు మాఫీ చేశారని టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం , కిసాన్ కాంగ్రెస్ కో కన్వీనర్ నాయిని నరసింహారెడ్డి అన్నారు. సిద్దిపేటలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన పోరాటాల వల్ల ప్రభుత్వం దిగివచ్చి రైతు రుణమాఫీ చేసిందని హర్షం వ్యక్తం చేస్తూ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. నియంతల వ్యవహరిస్తున్న ఈ ప్రభుత్వానికి గుణపాఠం వచ్చేందుకు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, మండల అధ్యక్షులు తప్పెట శంకర్, రాములు, బర్మా రామచంద్రము, మిట్టపల్లి గణేష్, బిక్షపతి, యువజన నాయకులు ఖయాజుద్దీన్, బైరి సాయి , రాకేష్, ఎండి నవాజ్, నరసవ్వ , రజిని , అనిల్, తదితరు పాల్గొన్నారు.

విద్యార్థుల కనీస సామర్థ్యాలు మెరుగుపడేలా విద్యా బోధన చేయాలి



జిల్లా విద్యాధికారి రాధా కిషన్
నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ప్రతి పాఠశాలలో విద్యార్థుల కనీస సామర్థ్యాలు మెరుగుపడేలా విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు తొలి మెట్టుపై నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులకు అందజేసిన ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన మాడ్యూల్స్ ఆధారంగా బోధన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చ నాయక్, నోడల్ అధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు విట్టల్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



నవతెలంగాణ- చేగుంట

ప్రతి ఒక్కరం ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అప్పుడే మనం ఏదైనా సాధించగలుగుతామని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రం సీఎంఆర్ కాలనీలో ఉన్న ఎస్టీ స్పోర్ట్స్ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ వైద్య అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ నులి పురుగుల దినోత్సవంకు హాజరై విద్యార్థులకు నులి పురుగు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వైద్యరంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారన్నారు. డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గత వారం రోజులుగా పాఠశాలలో మాత్రలు అందించడం జరిగిందని, ఈ మాత్రలు వేసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండదని, మాత్రలు వేసుకోవడం వల్ల కడుపులో నులిపురుగులు నివారించి, రక్తహీనతకు లోను కాకుండా కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత వెంకటలక్ష్మి, సిహెచ్ ఓలు కిషన్, సంపత్, సూపర్వైజర్ పద్మ ఏఎన్ఎం కిరణ్ మై, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ మండలంలోని నార్లాపూర్ గ్రామంలో పలు రైతుల వరి పంటలను మండల వ్యవసాయ అధికారి సతీష్ సందర్శించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు ఉధృతి గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు వరి నాటెప్పుడు వరి కొనలు త్రుంచి నాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత , నార్లాపూర్ సర్పంచ్ , రైతులు శ్రీశైలం, దశరథం, లింగం, బాపు రెడ్డి, ఇతర రైతులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఏడీఏ సురేఖకు సన్మానం



నవ తెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ వ్యవసాయ శాఖ ఏడిఏగా పనిచేసి హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లిన ఏడిఏ సురేఖకు గురువారం నర్సాపూర్ పట్టణంలోని రైతువేదికలో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా ఝురాసంఘం ఏవో వెంకటేష్, బదిలీపై వెళ్తున్న ఏడిఏ సురేఖను సన్మానించి. జ్ఞాపికను అందజేశారు.

అందుబాటులో ఉండని మండల పార్టీ అధ్యక్షున్ని మార్చాలి



సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్
నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మండలంలోని ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉండలేని మండల పార్టీ అధ్యక్షున్ని మార్చి పార్టీ నాయకుల నిర్ణయం మేరకు భగవాన్ రెడ్డిని మండల పార్టీ అధ్యక్షునిగా నియమించాలని పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగులపల్లి ఓ ప్రైవేట్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్న బాబుల్ రెడ్డి మున్సిపల్ కార్యక్రమాల్లోనే పాల్గొంటూ మండలంలోని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ కార్యక్రమాలలో కూడా పాల్గొనడం లేదని వారు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ప్రజలను ఆదుకుంటున్నారన్నారు. అలాంటి పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లే పరిస్థితి లేకుండా పోయిందని, వెంటనే పార్టీ అధ్యక్షున్ని మార్చి భగవాన్ రెడ్డికి ఇవ్వాలంటూ తీర్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డి వెంకటేష్ యాదవ్. మాచిరెడ్డి కృష్ణారెడ్డిలతోపాటు మండలంలోని గ్రామపంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం



నవ తెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన ముయ్యడి రాము ఆకస్మాత్తుగా మృతి చెందడంతో గురువారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు రాము అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్ , వార్డు మెంబర్ పోచ గౌడ్, వంజరి కొండల్, గ్రామ కమిటీ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల మనిషి సున్నం రాజయ్య

సీపీఎం జిల్లా కార్యాలయంలో మూడవ వర్ధంతి
నివాళులు అర్పించిన సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి
నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

భద్రాచలం మాజీ శాసనసభ్యులు, సీపీఎం రాష్ట్ర నాయకులు, నిరంతరం పేద ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన నేత సున్నం రాజయ్య అని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కొనియాడారు. సున్నం రాజయ్య మూడవ వర్ధంతి సభ సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ సున్నం రాజయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ సాధారణమైన జీవితం గడుపుతూ బస్సులలో ఆటోలలో ప్రయాణం చేస్తూ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై అనర్గళంగా మాట్లాడి అసెంబ్లీలో సైతం పోరాటం చేసేవాడని ప్రజల వానిని వినిపించేవారని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గంలోని తన గ్రామం వీఆర్ పురం మండలం సున్నంవారి గూడెం లో ఉన్న 15 ఎకరాల భూమిని ఊరి స్కూలు కోసం ఐదు ఎకరాలు, పేద ప్రజల కాలనీ కోసం మరో 5 ఎకరాలు, ఊరి చెరువు నిర్మాణం కోసం 5 ఎకరాలు మొత్తం 15 ఎకరాలని ఊరి అభివృద్ధి కోసం ఇచ్చారన్నారు. అత్యంత నిరాడంబరంగా సామాన్య జీవితం గడుపుతూ ప్రజలకు అందరివాడిగా పేరుగాంచాడని తెలిపారు. గిరిజనుల హక్కుల కోసం, రైతులు కూలీలు కార్మికులు అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేశారన్నారు. సున్నం వారి గూడెం సర్పంచిగా ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ నిరంతరం ప్రజల్లో ఉంటూ ఉద్యమాలు నిర్వాసితుల ఉద్యమాలు చేశారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్ష కూడా చేసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. నేటి రోజుల్లో చిన్న పదవి వస్తేనే ఆడంబరాలు విలాసవంతమైన జీవితం గడుపుతున్న తరుణంలో సున్నం రాజయ్య లాంటి ఆదర్శ నేతలు మన మధ్య లేకపోవడం తీరని లోటు అని అన్నారు. అధికార పార్టీల నుంచి ఎంత ఇబ్బందులు వచ్చినా నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణం పోయిన ఎర్రజెండా విడవనని చివరి వరకు ఎర్రజెండా ఉద్యమాల్లో ఉంటూ అమరుడైన సున్నం రాజయ్య గారి జీవితం యువతకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. రాజయ్య



గారి స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని అందు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అడివయ్య, రాష్ట్ర నాయకులు నాగరాజు, టి.రవి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, జిల్లా నాయకులు దాసరి ప్రశాంత్, జాలిగపు శిరీష, రెడ్డమైన రవి, కొండం సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి

12న సిద్దిపేటలో జిల్లా సదస్సు
నవ తెలంగాణ- సిద్దిపేట

వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, ఉచిత విద్యుత్ , ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆగస్టు 12న సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే వికలాంగుల సదస్సును జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం ఆడివయ్యా కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం సిద్దిపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 21 రకాల వైకల్యాల ప్రకారం 43.02 లక్షల మంది వికలాంగులు ఉన్నారని, వీరిలో 5.14 మందికి మాత్రమే పింఛన్లు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 12 శాతం వికలాంగులు ఉన్నారని తెలిపారు. వికలాంగుల జనాభా కనుగుణంగా పథకాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ ఎక్కడ కూడా అమలు చేయడం లేదని తెలిపారు. తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వికలాంగులకు వాటా కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి వికలాంగునికి ఉచిత విద్యుత్తు, ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్ సవరించి వికలాంగుల రోస్టర్ 10 లోపు మార్చాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ వికలాంగులకు సహాయం ఉపాధి కోసం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33ను పటిష్టంగా అమలు చేసి, స్థలమున్న వికలాంగులందరికీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాంపులు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 21 రకాల వైకల్యాల వారికి ధ్రువీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 40 శాతం వైకల్యం కలిగిన



వికలాంగులందరికీ పింఛన్లు, బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలు, ప్రభుత్వ జివోలపై ఆగస్ట్ 12 న సిద్దిపేట పట్టణంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సులో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. జిల్లాలోని వికలాంగులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సాజిద్ ,హరిదాసు, కైలాసం, జిల్లా నాయకులు బాలరాజు, కనకవ్వ , రమేష్, యాదయ్య, పోచవ్వ, మనాహరి తదితరులు పాల్గొన్నారు.

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్









నవ తెలంగాణ-మద్దూరు

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ అని మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ద మల్లేశం అన్నారు మండల కేంద్రంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో సీఎం కేసీఆర్,జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిల చిత్రపటాలకు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని రైతు కష్టం తెలిసిన వ్యక్తి కాబట్టి రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేశారని ఆమె అన్నారు. రైతులకు రైతుబంధు.రైతు బీమా ఉచితంగా అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని,సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, బోల్లు కృష్ణవేణి చంద్రమౌళి,గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్,జీడి కంటి సుదర్శన్,ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు కాసర్ల కనకరాజు, చేట్యారి తిరుపతి,మండల ప్రధాన కార్యదర్శి ఆనందం, మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్,యూత్ మండల అధ్యక్షుడు గూడ రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు దామెర మల్లేశం,సోషల్ మీడియా ఇంచార్జ్ పాకాల కిరణ్ కుమార్,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు మాచర్ల రఘు,మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింలు, నాయకులు నీలా బాలకృష్ణ,బోయిని రాంబాబు, రాచకొండ సాయిలు,నల్ల బాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించినందకు హర్షం వ్యక్తం చేస్తూ నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పాలాభిషేకం చేసి టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటి ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటి చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాగుల సారయ్య, వేముల వెంకట్ రెడ్డి, దువ్వల మల్లయ్య, సంగు పురేందర్, జయాపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, బీఆర్ఎస్ బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

రైతుల పక్షపాతి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా నాయకుడు సిఎం కెసిఆర్ అని రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ సాయి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతన్నకు తీపికబురు అందించిందని ,రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండదండగా ఉంటున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో పంట రుణాలను మాఫీ చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే రెండు విడుతలుగా మాఫీ చేశారన్నారు. మొదటి విడుతలో రూ.25 వేల లోపు, రెండో విడుతలో రూ.50 వేల లోపు మాఫీ చేశారు. తాజాగా ఈ ప్రకటన మరికొంత మందికి మాఫీ చేయాలని బుధవారం ప్రగతిభవన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. గురువారం నుంచి రుణమాఫీ చేస్తున్నారని పేర్కొనడంతో రైతులలో సంతోషం ఏర్పడిందని తెలిపారు. వంటి మామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ చారి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ లు జగదీష్ సింగ్, కొండల్ రెడ్డి, మల్లేష్, ఏవో నాగేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తుమ్మ కృష్ణ, బిక్షపతి, ర్యాకం స్వామి, లక్ష్మారెడ్డి, అజయ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి,కిషోర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,గీసు మల్లేష్, ఏఈఓ రజినీకాంత్,విష్ణు,ఆయా గ్రామాల నాయకులు, రైతులు ,తదితరన్నారు.

నవ తెలంగాణ -గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర రైతాంగం ఎదురు చూస్తున్న రైతు రుణమాఫీని చేస్తామని క్యాబినెట్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. గురువారం గజ్వేల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం పట్ల తెలంగాణ రాష్ట్ర రైతాంగం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దిన్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మర్కుక్ మండల మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, కౌన్సిలర్లు గుంటూకు రాజు, కిషన్ రెడ్డి, మల్లేశం, బాలమణి, బయ్యారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, హైదర్ పటేల్, ఉమర్, అహ్మద్, స్వామి చారి, రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి







నవతెలంగాణ-కొండపాక : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. గురువారం కొండపాకలో పంచాయతీ కార్మికుల చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని కార్మికులందరికీ ఈఎస్ఐ,పిఎఫ్,గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై చర్చించి సానుకూలంగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బర్మకొమురయ్య, మండల నాయకులు పల్లెశ్రీనివాస్, చంద్రయ్య,నవీన్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్ : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాయకుడు కె వెంకటాచారి అన్నారు. గురువారం 28వ రోజుకు చేరుకుంది. గ్రామపంచాయతీ కార్మికులు ఒంటి కాలు మీద నిలబడి నిరసన తెలిపారు. ఆదేవిధంగా శ్రీగిరి పల్లిలో రామచంద్రం అనే కార్మికుడు చనిపోవడం జరిగింది. మనిషికి వంద రూపాయలు వేసుకొని రూ.3000ల సహాయం అందించారు. గ్రామపంచాయతీ కార్మికుడు గజ్వేల్ మండల్ నాయకులు మహాలక్ష్మి, స్వామి, యాదగిరి, మల్లేశ, శీను, సుశీల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా జేఏసీ నాయకుడు దేవులపల్లి రాజమౌళి డిమాండ్ చేశారు.నంగునూరు మండల ప్రజా పరిషత్తు ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 29వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా జిల్లా జేఏసీ నాయకుడు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల 29 రోజులు గడిచిన చర్చలకు పిలవడం లేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ విధానాన్ని ప్రవేశపెట్టి వివిధ కేటగిరిలో చేయరాని పనులు చేపిస్తూ కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని గుర్తు చేశారు. 51 జీవోను రద్దుచేసి, గ్రామపంచాయతీ కార్మికులకు తీసిన 60 జీవోను అమలు చేస్తూ కార్మికులకు న్యాయమైన కోరికలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, మండల ఉపాధ్యక్షుడు పిల్లి రవీందర్, మండల కార్యదర్శి బిళ్ళం బాలయ్య, అంకణి పరశు రాము, సుధాకర్, అమ్ముల ప్రవీణ్, కనకవ్వ అనిత, లక్ష్మణ్, రాములు, ఎస్.నరసింహులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తిగుల్ల సత్యం జిల్లా యూత్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని అంతాయి గూడెం గ్రామ సర్పంచ్ తిగుల్ల సత్యం ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసి నియామక పత్రాన్ని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డిప్యూటీ స్పీకర్ బండా ప్రకాష్ ముదిరాజ్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే ముదిరాజ్ జిల్లా కార్యదర్శి గా జగదేవపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి భానుకు నియమించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా రాణించే విధంగా సంఘటితం కోసం పనిచేయాలని సూచించారు.అనంతరం జిల్లా యూత్ అధ్యక్షుడు సర్పంచ్ సత్యం మాట్లాడుతూ మాపై నమ్మకముతో మాకు ఇచ్చిన పదవిని సద్వినియోగం చేస్తూ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తామఅన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

జగదేవపూర్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా యూత్ అధ్యక్షుడు సర్పంచ్ సత్యం జిల్లా కార్యదర్శి కొంపెల్లి భానులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన యూత్ విభాగం మండల అధ్యక్షుడు హేమా సురేష్ ,మండల ముఖ్య సలహాదారుడు రిపోర్టర్ బలరాం, మండల ఉపాధ్యక్షుడు పిట్టల నర్సింలు, సర్పంచ్లు బిక్షపతి, రాజు, మాజీ సర్పంచ్ కరుణాకర్ ,ముదిరాజ్ సంఘం కుల పెద్దలు రాజయ్య, కృష్ణ, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాలయ్య, సుధాకర్, కొండయ్య, నరేష్, నాయకులు సుధాకర్, సీరియల్, గణేష్, కరుణాకర్, వెంకటేష్ ,చంద్రం, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి మోటర్ రీవైండింగ్ అధ్యక్షుడిగా కుమ్మరి నర్సింహులు



నవతెలంగాణ -నార్సింగి

మెదక్ జిల్లా మోటర్ రివైండింగ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నార్సింగి మండల కేంద్రంలో గురువారం మోటర్ రివైండింగ్ కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మండల కేంద్రంలోని మోటర్ రివైండింగ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడిగా కుమ్మరి నరసింహులును, ఉపాధ్యక్షుడిగా పోల్లిశెట్టి యాదగిరి, కార్యదర్శిగా తలారి రాజు, కోశాధికారిగా బోళ్ల స్వామి, జిల్లా కోఆర్డినేటర్ గా జి మల్లేశం, అడ్వైజర్‌గా కే కాళిదాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నార్సింగి మండల కేంద్రంలో మోటర్ రివైండింగ్ అధ్యక్షులు కుమ్మరి నర్సింలు మాట్లాడుతూ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కమిటీ, కమిటీ సభ్యులకు ఎల్లవేళలా సహకారాన్ని అందిస్తానన్నారు. తన మీద నమ్మకం ఉంచిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు నూతన మండల కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పిట్ట రమేష్, రాష్ట్ర కోఆర్డినేటర్స్, ముఖీమ్, శేఖర్, ఇక్బాల్, నరేష్ యాదవ్, సుబ్బారావు, గంగాధర్. జిల్లా కోఆర్డినేటర్స్ గణేష్, మల్లేశం పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-మద్దూరు : విద్యుత్ ఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని లద్నూరు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కాజా ఇదాయత్తుల సిద్దికి చెందిన పాడి ఆవును తన వ్యవసాయ బావి వద్ద మేత కోసం కట్టేసి రావడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆవు మృతి చెందడంతో బాధితునికి 70 వేల నష్టం వాటిలినట్లు గ్రామస్తులు తెలిపారు ప్రభుత్వం అతన్ని ఆదుకోవాలని కోరారు

క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

నోటరీ ద్వారా పట్టణ ప్రాంతాలలో కొన్ని స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోవడానికి జిఓ ఎంఎస్ 84 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు. ఎలాంటి స్టాంపు డ్యూటీ చెల్లించకుండా కేవలం నోటరీ ద్వారా పట్టణ ప్రాంతాల్లో కొన్ని స్థలాలను క్రమబద్ధీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. 125 చదరపు గజాలు మరియు అంతలోపు ఉన్న స్థలాలను క్రమబద్ధీకరించేందుకు స్టాంప్ డ్యూటీ, పెనాల్టీ ఉండదని, 125 చదరపు గజాలకు పైన 3000 చదరపు గజాల లోపు ఉన్న భూమికి మార్కెట్ వాల్యూ ప్రకారం స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ



నవతెలంగాణ-వర్గల్

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించినట్లు మండల వైద్య అధికారిణి డాక్టర్ హరిత తెలిపారు. నులిపురుగుల నివారణకు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. నులిపురుగుల వలన వచ్చే అనారోగ్య సమస్యలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ లత, జడ్పిటిసి బాలమల్లు యాదవ్, స్థానిక సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి, కళాశాల బోధన సిబ్బంది ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ప్రధాకార్యదర్శి దేవరాజన్‌ను కలిసిన గవ్వ వంశీధర్ రెడ్డి



నవతెలంగాణ-కోహెడ

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యి మొదటి సారిగా తెలంగాణ రాష్టానికి విచ్చేసిన దేవరాజన్ ను హైదరాబాద్ నేతాజీ భవన్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. భవిష్యత్ లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ దేశం లో, రాష్ట్రం లో నిర్ణయాత్మక పాత్ర పోషించబోతుందని ఆకాంక్షించారు. పార్టీ కోసం అనునిత్యం పనిచేస్తూన్న కార్యకర్తలు మంచి ఉన్నత స్థాయి కి చేరుకుంటాని ఆకాంక్షించారు. ఆయన వెంట జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు కేఎస్‌జీ సాయం



నవ తెలంగాణ జిన్నారం

జిన్నారం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిన్నారం మండలం లో పలువురు ఇల్లు కూలిపోవడం దెబ్బతి నడం ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కోట శ్రీనివాస్ గౌడ్ సాయం అందించారు. ఈ మేరకు వర్షం బాధితులైన మండల కేంద్రమైన జిన్నారం చెందిన కోరబోయిన భాస్కర్ జంగంపేట గ్రామానికి చెందిన గడ్డమీద సుధాకర్ ,గడ్డమీద దశరథ దోమాడుగు శంకర్ కుటుంబాలకు జి న్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగ రమేష్ బృందం గురువారం వారికి ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్ , నాయకులు శంకరయ్య, భాస్కర్, మహేష్, సంజీవ, యనగండ్ల నరేందర్, అశోక్ యాదవ్, అనంతగిరి యాదవ్, స్వామి యాదగిరి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల స్థలం.. ధాన్యం కొనుగోలు కేంద్రానికి..!

- గ్రామ పంచాయతీ పాలకవర్గ తీర్మానంపై ఆశవాహుల అందోళన
- గ్రామ పంచాయతీ భవనానికి తాళం వేసి బైఠాయించి నిరసన
- తీర్మానం చేయడం తప్పేనంటూ చించేసిన సర్పంచ్

నవతెలంగాణ-బెజ్జంకి

ఆర్హులైన నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మండలంలోని బేగంపేట గ్రామంలోని నిరుపేదలకు డబుల్ ఇండ్ల నిర్మాణం చేపట్టి అందించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి 2018లో శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లుగా డబుల్ ఇండ్లు నిర్మాణానికి నోచుకోకపోవడంతో సొంతింటి కల నెరవేరుతుందని ఎదురుచూసిన తమ ఆశలు శంకుస్థాపన పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేస్తూ గత రెండు రోజుల క్రితం ప్రభుత్వం కేటాయించిన డబుల్ ఇండ్ల స్థలంలో ఆశవాహులు గుడిసెలు వేసి నిరసన తెలిపారు. ప్రభుత్వం డబుల్ ఇండ్ల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పంచాయతీ పాలకవర్గం సభ్యులు ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ కోసం తీర్మానం చేయడాన్ని నిరసిస్తూ గురువారం బేగంపేట



గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఆశవాహులు తాళం వేసి బైఠాయించి నిరసన చేపట్టారు. అర్హులైన నిరుపేదల సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం స్థలం కేటాయిస్తే.. ప్రభుత్వ సంకల్పాన్ని నీరుగార్చేలా గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు వ్యవహరిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణకు తీర్మానం చేయడం నిరుపేదలను అణచివేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయం వద్ద ఆశవాహులు బైఠాయించి నిరసన చేపట్టారని సమచారం తెలుసుకున్న సర్పంచ్ సంజీవరెడ్డి అక్కడికి చేరుకోవడంతో అందోళన చేపట్టిన ఆశవాహులు పాలకవర్గ తీర్మానంపై నిలదీశారు. వాగ్వాదం చోటుచేసుకోగా డబుల్ ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోలేదని.. పంచాయతీ పాలకవర్గం సభ్యులు తీర్మానం చేయడం తప్పేనంటూ చించేశారు. తమకు చెప్పకుండా సంతకాలు చేయించి తీర్మానం చేశారని పలువురు వార్డ్ సభ్యులు వాపోయారు. బేగంపేట గ్రామంలో డబుల్ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ధాన్యం కోనుగోలు కేంద్రం నిర్వహణకు పంచాయతీ పాలకవర్గం సభ్యులు తీర్మానం చేయడం డబుల్ ఇండ్ల నిర్మాణాలను అడ్డుకోవడమేనంటూ మండల కేంద్రంలోని తహసీల్ వద్ద ఆశవాహులు ధర్నా చేపట్టారు. మండలంలోని అఖిలపక్షం నాయకులు ఆశవాహుల ధర్నాకు మద్దతు తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం,స్థానిక ప్రజాప్రతినిధుల స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే శంకుస్థాపన చేసిన డబుల్ ఇండ్ల స్థలాన్ని కొనుగోలు కేంద్రం నిర్వహణకు తీర్మాణం చేయించారని..శంకుస్థాపన చేసిన స్థలంలో డబుల్ ఇండ్ల నిర్మాణం చేపట్టి ఆర్హులైన నిరుపేద సొంతింటి కల నెరవేర్చాలని అఖిలపక్షం నాయకులు ప్రజాప్రతినిధులను డిమాండ్ చేశారు.డబుల్ ఇండ్ల నిర్మాణం చేపట్టి నీరుపెదలకు న్యాయం చేయాలని నాయిబ్ తహసిల్దార్ పార్థసారథికి, బేగంపేట పంచాయతీ కార్యదర్శి నిర్లక్యంపై చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ రాముకు అఖిలపక్షం నాయకులు వినతిపత్రమందజేశారు.

ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా ఎంపీపీ కరుణాకర్



నవతెలంగాణ-చేర్యాల

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్ ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గీస బిక్షపతి చేర్యాల మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడిగా ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ ను నియమిస్తూ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాట యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్, వీరన్నపేట సర్పంచ్ కొండపాక బిక్షపతి ,చేర్యాల మత్స్యశాఖ అధ్యక్షులు యాట నాగయ్య, చింతల పరశు రాములు, బీమా రాజు,అరిగే కనకయ్య, చుంచనకోట మత్స్యశాఖ అధ్యక్షుడు పండుగ నరసింహులు, పుల్లన్నగారి రాజు,యాట బిక్షపతి, పండుగ రమేష్,బీమా సత్యనారాయణ,జీడలా చంద్రం, సాంబానీ కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రతి విద్యార్థిని తమ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. గురువారం మీర్జాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్ లను వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి విద్యాభ్యాసంలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో వంగరామయ్యపల్లి సర్పంచ్ వంగ విజయలక్ష్మి, మిర్జాపూర్ సర్పంచ్ తరాల లత, డాక్టర్ సౌమ్య ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కూరగాయ పంటలలో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాతూరు గ్రామంలో గురువారం హైదరాబాద్ సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజిమెంట్ సెంటర్, జీడిమెట్ల ఆధ్వర్యంలో కూరగాయల పంటలపై ఫార్మర్ ఫీల్డ్ స్కూల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (కీటకాలజీ) డాక్టర్ శ్వేత సూర్వార్, కూరగాయల పంటలలో పోషకాల నిర్వహణ గురించి రైతులకు వివరించారు. సాధారణంగా, వంకాయకు 40: 24: 24 కిలోల నత్రజని: పి: కె/ఎకరానికి రకాలు మరియు 60: 36: 36 కిలోల %చీ:్రా%: హైబ్రిడ్‌లకు ఎకరానికి %ఖ%. నాటడానికి ముందు 50% %చీ% ఎరువుల మోతాదును వేయండి. క్షేత సందర్శన సమయంలో ఆమె రసం పీల్చే పురుగుల ఉద్రిర్తిని గమనించి ఆకర్షణ బుట్టలు 10-15 త్రిప్స్, వైట్ ఫ్లై, అఫిడ్స్, జాసిడ్స్ ఏ 10-20 ఎకరా మరియు 15 రోజుల వ్యవధిలో వేప నూనె 5% పిచికారి చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారి రజనీకాంత్, వ్యవసాయాధికారి శ్రీను, సత్యానారాయణ పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవలు

నవ తెలంగాణ - సిద్దిపేట



అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అలయన్స్ జిల్లా గవర్నర్ సోమ వనజ తెలిపారు. శ్రీ నిలయం ఓల్డ్ ఏజ్ హెూమ అలయన్స్ క్లబ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా కార్యదర్శి దూడం నాగభూషణం జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్స్ ఆత్మరాములు , వైకుంఠం, అంజయ్య, మాజీ గవర్నర్లు అంతయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రల పంపిణీ



నవతెలంగాణ-మర్కుక్

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్కుక్ లో అల్బెండజోల్ మాత్యలు సర్పంచ్ అచ్చం గారి భాస్కర్ చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. మండల విద్యాధికారి ఉదయ బాస్కర్ రెడ్డి, వైద్యాధికారులు డా.శ్రీనివాస్, దీప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా మూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, ఆశావర్కర్లు, తదితరులున్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ దుబ్బాక రూరల్

రైతులందరూ ఆగస్టు ఐదవ తేదిలోగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని తిమ్మాపూర్ ఏఈవో చైతన్య సూచించారు. ఈ మేరకు దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ రైతు వేదిక క్లస్టర్ లో గురువారం విలేకర్లతో మాట్లాడారు. జూన్ 18వ తేదిలోగా పట్టదారు పాసు పుస్తకం పొంది ఉండి 18 ఏళ్ల వయస్సు నుంచి 59 ఏళ్ల లోపు వయస్సు కలిగిన ఉన్న రైతులు రైతు భీమా కోసం దరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. రైతులు దరఖాస్తుతో పాటుగా పట్టదారు పాసుపుస్తకం, నామిని ఆధార్ జిరాక్స్ లను క్లస్టర్ లోగాని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ నెల 5 వరకు చివరి అవకాశం ఉందన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మాణిక్యరావు బృందం



నవతెలంగాణ జహీరాబాద్

తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, గుణాత్మక ప్రగతి కార్యాచరణను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌కు మరోసారి కృతజ్ఞతల వెల్లువ వాన జల్లులా కురిసింది. గురువారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా హాజరైన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, సహచర రాష్ట్ర మంత్రులతో పాటు జహీరాబాద్ శాసనసభ్యులు కె మాణిక్‌రావు సీఎంను వారి ఛాంబర్‌లో కలిశారు. రైతు సంక్షేమం, ప్రజా సంక్షేమం దిశగా మరోసారి పలు ప్రగతి నిర్ణయాలు తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలతో పాటు, నిన్న తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయానికి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. దాంతో అసెంబ్లీలోని సీఎం ఛాంబర్ సందడి నెలకొంది. రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు సీఎంకు పుష్పగుచ్ఛాలు అందించారు. తమ నియోజకవర్గ రైతుల తరఫున ప్రజల పక్షాన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణమాఫీతో పాటు హైదరాబాద్‌లో మెట్రోరైలు విస్తరణ, నోటరీ ఆస్తుల క్రమబద్ధీకరణ నిర్ణయం, తదితర అభివృద్ధి సంక్షేమ నిర్ణయాల నేపథ్యంలో సీఎంకు కృతజ్ఞతాభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా గౌరవనీయులు ఎమ్మెల్యే కే మాణిక్‌రావు రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రైతు కుటుంబాలంతా సంబరాలు జరుపుకుంటున్నారని సీఎంకు తెలిపారు. వ్యవసాయ రైతు పక్షపాతిగా మరోసారి రాష్ట్ర ప్రభుత్వం నిలిచిందనీ, రైతు బాంధవుడుగా సీఎం కేసీఆర్ మరోసారి నిలిచారని, రుణమాఫీ సంపూర్ణం చేసిన సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే మాణిక్‌రావు ముఖ్యమంత్రిని కొనియాడారు.

రుణమాఫీ ప్రకటనపై రైతుల హర్షం



నవతెలంగాణ- కొల్చారం

సీఎం కేసీఆర్ రుణమాఫీ ప్రకటన చేయడంపై గురువారం కొల్చారం మండలం రంగంపేట జాతీయ రహదారిపై సొసైటీ చైర్మన్ అరిగె రమేష్ కుమార్, మోతుకు మల్లేశం ఆధ్వర్యంలో సొసైటీ సిబ్బంది, రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ రైతుబంధు రైతు బీమా తో పాటు రైతు రుణమాఫీ చేయడం సంతోషకరమైన విషయం అన్నారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మూడవసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్ ఉండటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ నవీన్, నాయకులు ఎలుక లక్ష్మి గంగయ్య, లంబాడి, బుజ్జి, సుభాష్, కోరబోయిన లక్ష్మి, పెంటయ్య, సంగమేశ్వర్ రెడ్డి, చిట్కుల్ సురేష్, తలారి దుర్గేష్, ఉసికె సుధాకర్, బిక్కనూరి జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండగ చేసింది కేసీఆర్



నవతెలంగాణ చిన్న శంకరంపేట

తెలంగాణలో వ్యవసాయాన్ని సీఎం కేసీఆర్ పండగ చేశారని చిన్న శంకరంపెట్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు పేర్కొన్నారు. రైతు రుణమాఫీ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్న శంకరంపెట పట్టణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చిత్రపటానికి ఆయా గ్రామాల సర్పంచ్ లు, మండల నాయకులు, రైతులతో కలిసి గురువారం పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతుల రుణమాఫీకి 19 వేల కోట్లు నిధులు విడుదల చేస్తూ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం పట్ల పలు గ్రామాల సర్పంచ్ లు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు , ఎంపీటీసిలు, %ూాజు% చైర్మన్ లు, వివిధ గ్రామాల %దీక్మూ% పార్టీ గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగు మాత్రల పంపిణీ



నవతెలంగాణ-తొగుట

మండల వ్యాప్తంగా నట్టల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. గురువారం మండల పరిధిలోని 17 గ్రామ పంచా యతీలలో పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగు దినోత్సవం సందర్భంగా జులై నెలలో 20 వ తేదీన జరపవలసిన నట్టల నివారణ కార్యక్రమం బారి వర్షాల కారణంగా వాయిదా పడి ర్షాలు తగ్గుము ఖం పట్టడంతో గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఎంపీటీసీ లు, ఉపాధ్యా యులు,డాక్టర్ లు,ఏ ఎన్ ఎం లు,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తల పాల్గొన్నారు.

చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో నేడు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి,ధూల్మిట్ట మండలాల ప్రజలు రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు అందరూ రాజకీయాలకతీతంగా పాల్గొనాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ ఆర్ పరమేశ్వర్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం చేర్యాల అంగడి బజార్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉదయం 11 గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభమై చలో కలెక్టరేట్ కు బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. చేర్యాల ప్రాంత ప్రజల అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం అన్ని రాజకీయ పార్టీలు జెండాలు ఎజెండాలను పక్కనపెట్టి రెవెన్యూ డివిజన్ సాధన ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతుందని అందులో భాగంగానే నాలుగు మండలాలకు సంబంధించిన ప్రజలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి




నవ తెలంగాణ రాయపోల్

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలను అద్దంల తీర్చిదిద్దుతున్న మాకు ప్రభుత్వ విధానం ప్రకారం 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు అమలు చేయాలని జన వాని స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జెర్ర ప్రతాప్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల 29 వ రోజు సమ్మెకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే అధికారుల ప్రజాప్రతినిధుల పర్యటనలో సమావేశాల్లో డప్పులు కొడుతూ నిరసన వ్యక్తం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు%ఎ% ప్రస్తుతం అనేక గ్రామాల్లో 5 వేల నుంచి 8 వేల రూపాయలు మాత్రమే వేతనాలు ఇవ్వడం జరుగుతుందని అనేక గ్రామాల్లో 6 నుంచి 8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. 11వ పిఆర్సి ప్రకారం 19,500 వేతనం,ఈఎస్ఐ, పిఎఫ్, 10 లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలన్నారు. చట్టబద్ధంగా జరుగుతున్న సమ్మెపై అధికారులు, ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మోహన్ రెడ్డి, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ రాయపోల్ మండల అధ్యక్షులు గూని భరత్, కోశాధికారి మల్లె బాలరాజు, బోడ ఏళ్లం, దయ్యాల నరసయ్య, గూని ఎల్లవ్వ, తుడుం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీనం ఆస్తుల కోసమే

నవ తెలంగాణ-దౌల్తాబాద్



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ఎన్నికల కోసమేనని, తొమ్మిదేండ్లుగా గుర్తురాని ఆర్టీసీ కార్మికులు ఇప్పుడు గుర్తుకొచ్చారా అంటూ దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పడాల రాములు విమర్శించారు. ఆర్టీసీకి ఉన్న వేలాది కోట్ల రూపాయల ఆస్తులను అమ్ముకోవడానికే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు రాష్ట్ర సర్కారు కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. ఆర్టీసీ ఉద్యోగులకు బాకీ ఉన్న రెండు పీఆర్సీలను కలిపి ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని 2018 ఎన్నికల మానిఫెస్టోలో చేర్చిందని ఆనాడు సమ్మె చేస్తూ గుండెలు ఆగిపోతే కూడా కనికరించని కేసీఆర్ వారికి సంబందించిన నిధులను మాత్రం దర్జాగా వాడుకున్నాడని ఎద్దేవా చేశారు.

తల్లిపాలను మించిన ఔషధం లేదు



నవతెలంగాణ-బెజ్జంకి

బిడ్డకు తల్లిపాలను మించిన ఔషధం లేదని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగారాణి తెలిపారు. గురువారం మండల పరిదిలోని లక్ష్మీపూర్, దాచారం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాల ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచులు ముక్కీస తిరుపతి రెడ్డి, పెంటమీదీ శ్రీనివాస్,ఎంపీటీసీ ముక్కీస పద్మ హజరై జ్యోతి ప్రజ్వలన చేసి తల్లిపాల వారోత్సవాల ప్రారంభించారు.పౌష్టికాహారంతో గర్భిణీల ఆరోగ్యవంతంగా జీవన సాగిస్తూ బిడ్డల రోగనిరోధక శక్తికి దొహదపడుతుందని నాగారాణి సూచించారు. ఎఎన్ఎం వినోద,అంగన్వాడీ ఉపాధ్యాయులు ముక్కీస వెంకట లక్ష్మి, స్వరూప,పుష్ప,ఆశా కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడు మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలంలోని నందారం గ్రామంలో గుండెపోటుతో కాంగ్రెస్ కార్యకర్త పుల్లూరి రాములు బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న అక్కన్నపేట కాంగ్రెస్ అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాములు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుగూర్తి బాలరాజు, భాస్కర్ నాయక్, పెరుక ఎలిష్, లింగాల స్వామి, లింగాల కనుకయ్య, ఎండి పాషా, గ్రామ యూత్ నాయకులు వంగపల్లి రాజు, లింగాల కనకరాజు, లింగాల సురేందర్, తదితరులున్నారు.

వంట పాత్రలు బహుకరణ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్న పేట గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు అదే గ్రామానికి చెందిన ఎర్రం భద్రయ్య జ్ఞాపకార్థం అదే పాఠశాలలో చదువుకున్న ఆయన కుమారులు డాక్టర్ రవీందర్, డాక్టర్ శ్రీనివాస్ గురువారం రూ. 10 వేలు విలువ గల వంట వంట పాత్రలను అందజేశారు. ఎంతో ఉన్నత స్థానాలకు ఎదిగిన వారు చదువుకున్న పాఠశాలకు చేయూత అందిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకులకు లర్నింగ్ లైసెన్స్ అందజేత

నవతెలంగాణ-తొగుట

మండల యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లు అందిస్తున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్,ఏఎం సి చెర్మైన్ దోమల కొమురయ్య లు అన్నారు.గురు వారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారం తో సిద్దిపేట ఆర్టీఏ కార్యాలయంలో 212 మంది తొగుట మండల యువకులకు ఉచిత డ్రైవింగు లైసెన్ లు అందించారు.అనంతరం వారు మాట్లా డుతూ కానుగల్ 101,బండారుపల్లి 6,ఎల్ బంజే రుపల్లి,లింగాపూర్ 50 మందికి మండలంలోని మొత్తం 212 మందికి లర్నింగ్ లైసెన్ లు అందిం చామని తెలిపారు.చాలా మంది యువకులు లైసెన్ లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.నియోజకవర్గం లోని యువకుల కోసం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంచి ఆలోచన చేసి లర్నింగ్ లైసెన్ అందించాడని హర్షం వ్యక్తం చేశా రు.పేద కుటుంబాలలో ఉన్న వారు అనేక సమ స్యలతో బాధపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బియార్యేస్వి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి చెపురి శేఖర్ గౌడ్,ఆర్టీఏ సభ్యు లు ఈర్షద్ హుస్సేన్,మండల బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, మండల్ సోషల్ మిడియా మెంబర్ మారుపల్లి రమేష్,మండల సీనియర్ యువజన నాయకులు బండా రుపల్లి శ్రీకాంత్ గౌడ్,మండల యువజన నాయకులు, కార్యకర్తాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ నారాయణఖేడ్

రైతు రుణమాఫీ చేసిన నేపథ్యంలో గురువారం బీఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ మహారెడ్డి రోషన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎయంసి వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుచ్చ నర్సింలు ముదిరాజ్,మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న అభిషేక్ షేట్కార్, ఎంపీటీసీ సురేష్,తుర్కాపల్లి ఉపసర్పంచ్ సాయి రెడ్డి,నాయకులు తుకారాం,శ్రీను,నాగదర్ పోచయ్య, బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రతి పేద దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని కోరుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, కొండాపురం జగన్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ దళిత బంధు పేదల కోసమా కార్యకర్తల కోసమా అని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని పేద ప్రజలకు వాడకుండా బీఆర్ఎస్ కార్యకర్తల కోసం వాడుతున్న దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు. గ్రామాల్లో నిజమైన పేదలకే అర్హులైన వారికే దళిత బంధియాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ న్యాయపోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బంగారు కృష్ణ, ధమగల మురారి, జల్ల సురేష్, నైనావత్ అఖిల్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

ఎరుకల సామాజిక వర్గానికి అండగా ప్రభుత్వం

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఎరుకల సామాజిక వర్గాన్ని గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కుర్ర సత్యనారాయణ ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సిద్దిపేట ఏకలవ్య ఎరుకల సంఘం సభ్యులు తెలిపారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఏకలవ్య వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావు లకు సంఘం అధ్యక్షులు కెమ్మసారం పోచయ్య, సభ్యులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఏరోజు కూడ తమ ఎరుకల కులస్తులను పట్టించుకోకపోవడం వలన రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అట్టడుగున ఉండిపోయామన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించినాక సీఎం కేసీఆర్ నేతృత్వంలో నిజాంపేటలో ఎరుకల ఆత్మ గౌరవ భవనము అలాగే పందుల పెంపకం ప్రోత్సహిస్తూ 60 కోట్ల రూపాయలను ఎరుకల కులస్తుల అభివృద్ధికి మంజూరు చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఎరుకల కులస్తులమంతా ముక్తకంఠంతో బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండి మరొకసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక చొరవతో సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా కూతాడి రాములు ను నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల సంఘం సభ్యులు కెమ్మసారం శ్రావణ్, నర్సింలు, రాజేష్ కన్నా, సత్తయ్య రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లాఉపాధ్యక్షుడిగా మ్యాకల కనకయ్య ముదిరాజ్



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన మ్యాకల కనకయ్య ముదిరాజ్ ను శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ సమక్షంలో ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మ్యాకల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ తమ పై నమ్మకంతో పదవీ బాధ్యతలు ఇచ్చిన బండ ప్రకాష్ ముదిరాజ్ కు కృతజ్ఞతలు తెలిపారు జిల్లాలో ముదిరాజ్ ల ఐక్యత కోసం పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కోట్యాల యాదగిరి ముదిరాజ్, కర్కపట్ల సర్పంచ్ నర్సింలు,నాయకులు లింగ సత్యనారాయణ,పాతూరు మల్లేశం, కుంట స్వామి, చింతకాయల స్వామి,తదితరులున్నారు.

దేవాలయాల అభివృద్ధికి కృషి



నవతెలంగాణ -గజ్వేల్

దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసి బ్యాంక్ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లి గ్రామంలో దుర్గామాత గుడి నిర్మాణానికి తన వంతు సహకారంగా 31.000 విరాళం అందించినట్లు ఆయన తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం దూపదీప నైవేద్యం కింద నిధులు మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఇటీవల మంత్రి హరీష్ రావు దూపదీప నైవేద్యం సంబంధించిన జీవోను పూజారులకు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. గ్రామీణ దేవాలయాలకు తోచిన సాయం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో అనంతరావుపల్లి సర్పంచ్ దాసరి మహేందర్ యాదవ్, గ్రామ నాయకులు రజినీకాంత్, సుధాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

త్వరగా పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఐఓసి కార్యాలయ సముదాయాన్ని గురువారం గజ్వేల్ గడ అధికారి ముత్యం రెడ్డి, గజ్వేల్ ఆర్డీవో బాన్సిలాల్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నీటి సరఫరాను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యుత్ సమస్యలు అడిగి తెలుసుకొని అవి కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు .విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. కార్యాలయంలో తాసిల్దార్ కార్యాలయం ఏ విధంగా ఏర్పాటు చేయాలో వాటిపై సూచనలు చేశారు. వచ్చే నెలాఖరులో పనులు పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధమయ్యే విధంగా చూడాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశం గౌడ్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ డిప్యూటీ ఏక్సికుటివ్ సుమలత, పీఆర్ డిప్యూటీ అజయ్ కుమార్, పీఆర్ ఎయి దేవయ్య, విద్యుత్ ఎయి రాజేంద్రప్రసాద్, మిషన్ భగీరథ ఏ యి తిరుమల రెడ్డి, శ్రీధర్, కాంట్రాక్టర్ రమేష్ ,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

రైతు రుణమాఫీ ప్రకటనపై హర్షం



నవతెలంగాణ-బెజ్జంకి

సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటనపై మండల టీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌర వద్ద రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ శ్రేణులు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.